


# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

శనివారం | 30 ఆగస్టు 2025 | పేజీలు 8





సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
PRAKASAM ప్రకాశం
BAPATLA బాపట్ల

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన పుట్టి మార్తమ్మ అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి చికిత్స చేయించుకున్నారు. వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్(ఎల్ వో సి) చికిత్స కోసం అయిన బిల్లును వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ ఓ సి రూపం లో రూ.3,00,000 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని పుట్టి మార్తమ్మ కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి రూపం లో వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు ఆనందబాబు శుక్రవారం అందించారు.



## మండలంలో విఘ్నేశ్వర విగ్రహాల నిమజ్జనం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలో గత మూడు రోజులుగా భక్తులచే పూజలందుకున్న వినాయక విగ్రహాలను శుక్రవారం పలు గ్రామాలలో నీ భక్తులు స్వామివారి విగ్రహాలను నిమజ్జనం గావించారు. మధ్యాహ్నాం నుంచి విగ్రహాలను ప్రత్యేక వాహనాలపై ప్రతిష్టించి మేళ తాళాలతో,డిజె సౌండ్లతో,టపాసులు పేలుస్తూ,కర్రసాము చేస్తూ,రంగులు జల్లుకుంటూ స్వామివార్లను పురవీధుల్లో ఊరేగించారు.అనంతరం దగ్గరలోనున్న వెల్లటూరు ఛానల్ లో స్వామివార్ల ప్రతిమలను నిమజ్జనం గావించారు.అద్దేపల్లి మునసబ్ వారి(తవుడు బజారు)వీధిలో కాపు సంఘం ఆధ్వర్యంలో పూజలు చేసిన విగ్నేశ్వరుని విగ్రహాన్ని అద్దేపల్లి భట్టిప్రోలు గ్రామాలలో ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం గావించారు. ఊరేగింపు అద్యంతం భట్టిప్రోలు పోలీసులు ప్రతి విగ్రహం వద్ద బందోబస్తు నిర్వహించారు.



## తెలుగు భాష ఎంతో మధురమైనది

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రపంచ భాషలన్నిటిలోకెల్లా తెలుగు అత్యంత మధురమైనదని బాపట్ల ఆర్డిఓ పీ గ్లోరియా అన్నారు. గిడుగును స్ఫూర్తిగా తీసుకుని,దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఆమె చెప్పారు. మాతృభాషను పరిరక్షించుకోపోతే ,జాతికి మనుగడ ఉండదని ఆమె పేర్కొన్నారు. తొలుత తెలుగు తల్లి విగ్రహానికి,గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె నివాళులర్పించారు. మోదుగుల శ్రీరామ్ రెడ్డి డిగ్రీ కళాశాల విద్యార్థులు ‘ తెలుగు తల్లి’ గీతాన్ని ఆలపించారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులందరూ తెలుగును ఆదరించి, బాపట్ల ఖ్యాతిని నిల బెట్టాలని కోరా రు. మున్సిపల్ డిఈ కృష్ణారెడ్డి, చిత్రకారుడు జీవి, కళాశాల అధ్యాపకుడు హనుమాన్జి, నాయకులు కర్పూరపు రామారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలం క్రాప రైతు సేవ కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ చేయటం జరిగింది. రైతులకు అందు బాటులో ఎరువులను ఉన్నాయని రైతు సోదరులు ఎవరు ఆందోళన చెందవద్దని రైతు సోదరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బి.నిపుణ్ వంశీ, గ్రామ వ్యవసాయ సహాయకులు బి. సాంబ నాయక్ హాజరైనారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆపదలో ఉన్న పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న పేదల పెన్నిధి సీఎం సహాయ నిధి పథకమని బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు అన్నారు. శుక్రవారం పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం బాపట్ల మండలంలో అర్హులైన 50 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన రూ. 25,47,553/- చెక్కులను లబ్ధిదారులకు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అడిగి తెలుసుకున్నరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించామని తెలిపారు.అనారోగ్య బాధితుల సహాయార్థం నిధులు విడుదల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు. ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగా నిలుస్తుందని అన్నారు. అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు.

## పాఠశాలలో తెలుగు భాషా, క్రీడా దినోత్సవం



అద్దంకి, మేజర్‌న్యూస్: మండలం లోని బొమ్మనంపాడు జిల్లా పరిషత్ పాఠశాల నందు తెలుగు భాషా దినోత్సవాన్ని, మరియు జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు సి. హెచ్.వి.శ్రీని వాస మూర్తి మాట్లాడుతూ అర్ధం గాని గ్రాంధిక భాష మాకు అవసరం లేదంటూ ప్రజలు మాట్లాడే వ్యావహారిక భాష కోసం పోరాడి, సాధించిన పిడుగు గిడుగు వారని, అటువంటి మహనీయుడిని ఆదర్శంగా తీసుకుని మన మాతృభాష కోసం మనం కృషి చేయాలని కోరారు. తెలుగు భాషోపాధ్యాయులు జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి మాట్లాడుతూ తెలుగు భాష కోసం అవిరళ కృషి చేసిన గిడుగు రామమూర్తి పంతులు, గురజాడ అప్పారావు బాల్యం నుండి మంచి స్నేహితులని, ఇద్దరూ వ్యావహారిక భాష కోసం పోరాడారని, గిడుగు వారు ఎంతో కష్టపడి సవర భాషా నిఘంటువును తయారు చేసారని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు కె.సుబ్బారావు మాట్లాడుతూ 8 ఒలింపిక్స్‌లో 7 సార్లు గోల్డ్ కప్ సాధించడంలో మేజర్ ధ్యాన్ చంద్ కృషి ఎంతో వుందని, హాకీ మాంత్రికుడుగా పేరుపొందిన ధ్యాన్ చంద్ పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కంచర్ల అనిత, ఉపాధ్యాయులు హజ్రత్ అలీ, డి.నాగేశ్వరరావు, చక్రపాణి యాదవ్, కే.ఎన్.జి.శ్రీను, మేదరమెట్ల శ్రీనివాసరావు, పి.వెంకటరావు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం



బాపట్ల, మేజర్‌న్యూస్: క్రీడలు ఆరోగ్యానికి మానసిక ఉల్లాసానికి మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహదపడతాయని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి ప్రసూన రాణి అన్నారు. విశ్వవిఖ్యాత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని బాపట్ల వ్యవసాయ కళాశాలలో నిర్వహించబడిన జాతీయ క్రీడా దినోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రీడలు విద్యార్థులలో అంతర్లీనంగా ఉండే సామర్థ్యాన్ని వెలికితీసే అసాధారణ ప్రక్రియలని, వారి మేధో సంపత్తిని పెంపొందింపజేసే శక్తి వాహకాలనీ, అవి ఆత్మన్యూనతా భావాన్ని పోగొట్టడమే కాకుండా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందింపజేస్తాయన్నారు. తమ కళాశాల విద్యార్థులు అయోధ్యలో జరిగిన జాతీయ క్రీడలలో షటిల్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, బాస్కెట్ బాల్ మరియు అథ్లెటిక్స్ పోటీలలో రాణించడం గర్వకారణంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తొలుత ధ్యాన్‌చంద్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఇన్చార్జి డా. పులి మోహనరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ వై. అంకమ్మ, మహిళా ఫిజికల్ డైరెక్టర్ బి. మౌనిక, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ.బి.ఆర్. కళాశాలలో మాతృ భాషా దినోత్సవం



రేపల్లె, మేజర్‌న్యూస్: మాతృ భాషలో విద్యా భోధన వలన విద్యార్దులకు సంపూర్ణమైన విషయ పరిజ్ఞానం సులువుగా అలవడుతుంది అని ఏ.బి.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి సి రవిచంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం స్థానిక ఏబిఆర్ డిగ్రీ కళాశాలలో మాతృ భాష దినోత్సవం తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భాష సాహిత్యం మంచి ఆలోచనలను వ్యక్తిత్వాన్ని వికసింప జేస్తుందని అన్నారు. విద్యార్ధలలో భాష పట్ల అభిమానం సాహిత్య పఠనం పట్ల ఆసక్తిని కలిగి ఉండాలని ఇవి విద్యార్థుల జీవి తానికి పనికి వచ్చేవి తెలిపారు . ప్రధాన వక్త జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకు రాలు యం. అనురాధ మాట్లాడుతూ వ్యాదిన్వ ఓహారి క భాష కోసం గిడుగు రామమూర్తి పం తులు సేవను కొనియా డారు . ప్రతియేటా ఆగస్టు 29 తేదీన మాతృభాష దినోత్సవము జరుపుకుంటు న్నారు. భాష లేనిదే జాతికి ఉనికి లేదు అని అందరూ గుర్తుంచి మన భాషను అందరూ కాపాడు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ నరసయ్య, వైస్ . ప్రిన్సిపల్ ఏ . కోటేశ్వరావు ,డా బీపి. దాసు, బి.కోటేశ్వరావు ,రవీంద్ర,తెలుగు అధ్యాపకులు యం. భీమయ్య అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు .




## మానసిక దృఢత్వానికి క్రీడలు

నగరం, మేజర్‌న్యూస్: విద్యార్థులకు శారీరక, మానసిక ధృఢత్వాన్ని క్రీడలు చేకూరుస్తాయని, క్రీడాకారులకు కళాశాల యాజమాన్యం ఎల్లవేళా సహాయ సహకారాలందిస్తుందని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి అన్నారు. శుక్రవారం కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తితో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలిచి పేర ప్రతిష్టలు తెస్తున్నారని, వీరికి మంచి ఉద్యోగావకాశాలుంటాయన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి. శ్రీనివాసరావు, పి. వెంకట నారాయణ, ఆర్. ప్రసన్నబాబు, ఎన్‌సీసీ ఆఫీసర్ & పిజికల్ డైరెక్టర్ ఊడా సాంబమూర్తి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఊరేగింపులో డిజె సౌండ్ నిషిద్ధం




నగరం, మేజర్‌న్యూస్: వినా యక నిమజ్జన ఊరేగింపు శాంతి యుతంగా, సాంప్రదా యబద్ధంగా నిర్వహిం చుకోవాలని, డీజే సౌండ్ సిస్టమ్ వినియోగిం చరాదని ఎస్ఐ బి. భార్గవ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇతర మతాలు, వర్గాలు, వ్యక్తులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు, నినాదాలు చేయరాదన్నారు. ప్రజా శాంతికి భంగం కల్గించే విధంగా ప్రవర్తించరాదని, అసభ్యకర వేషధారణ, నృత్యప్రదర్శనలు నిషిద్ధమన్నారు. ఉత్సవాల్లో రంగులు చల్లటం, బాణసంచా పేల్చడం చేయరాదని భార్గవ్ అన్నారు.



## తెలుగు భాష నుంచే సంస్కృతం ఆవిర్భావం

నగరం, మేజర్‌న్యూస్: మాతృ భాష తల్లితో సమానమని, తల్లిని గౌరవించినట్లే మాతృ భాషకు అంతే గౌరవం ఇవ్వాలని, తెలుగు భాష నుంచే సంస్కృతం ఆవిర్భవించిందని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అన్నారు. శుక్రవారం కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి. శ్రీనివాసరావు, పి. వెంకటనారాయణ, ఆర్. ప్రసన్నబాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యావహారిక భాషోద్యమ వైతాళికుడు గిడుగు




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నగరంలోని జిల్లా గ్రంథాలయంలో గిడుగు రామమూర్తి పంతులు 162 జయంతి, తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జి.వి.శివారెడ్డి మాట్లాడుతూ వ్యావహారిక భాషా ఉద్యమ పితామహుడుగా ప్రసిద్ధి గాంచిన గొప్ప సాహితీవేత్త,సాహిత్య వ్యాసంగంలోనూ, నూతన విద్యా రంగంలోనూ, గ్రాంథిక భాషను వాడకుండా వ్యవహారిక భాషను వాడాలన్న మహోద్యమానికి ప్రాణం పోసిన వాడు గిడుగు అని పేర్కొన్నారు. ముందుగా స్థానిక కర్నూల్ రోడ్డు జంక్షన్ వద్ద ఉన్న తెలుగు తల్లి విగ్రహాన్ని పూలమాలలతో అలంకరించి, పూలాభిషేకం చేసి తదుపరి కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న ఎర్రన, జాషువా విగ్రహాలను పూలమాలలతో అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. సాయంత్రం జరిగిన సభకు సంస్థ అధ్యక్షులు డా. నూనె అంకమ్మరావు అధ్యక్షత వహించగా, కార్యదర్శి కుర్రా ప్రసాద్‌బాబు సభా నిర్వహణ చేశారు. ఈ సభకు వక్తగా హాజరైన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ వాడుక భాషోద్యమానికి సారథ్యం వహించి, వాడుక భాషలోనే ప్రజల వ్యవహారాలన్నీ జరగాలని, దాన్ని లక్ష్యంగా చేసుకుని, దానికోసం గ్రాంథిక భాషావాదులతో తగవులు పడి చివరకు విజయాన్ని సాధించిన వైతాళికుడు గిడుగు అని అన్నారు. మరో వక్త నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ మాట్లాడుతూ తెలుగు భాష అభివృద్ధి కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాళహస్తి సంపూర్ణ ఉపన్యశించారు. ఈ కార్యక్రమానికి కె.బాలకోటయ్య, సిహెచ్.కోటేశ్వరరావు, బీరం అరుణ, ఓరుగంటి ప్రసాద్ తదితరులు నిర్వహణ సహకారాన్ని అందించగా పి.గోవర్ధన్ రెడ్డి, ధేనువకొండ సుబ్బారావు, అంగలకుర్తి ప్రసాద్, యం.సూర్యకళ, నాళం నరసమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కవిసమ్మేళనంలో కవయిత్రులకు సన్మానించి సత్కరించారు.

## జిల్లా గ్రంథాలయంలో ఘనంగా జయంతి వేడుకలు

## ఘనంగా గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: గ్రాంధికభాష పదబంధాలలో చిక్కుకున్న తెలుగు భాషను వాడుక భాషగా తీర్చిదిద్దిన వాడుకభాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు అని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు అన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషాదినోత్సవాన్ని ప్రకాశం జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. రంగారాయుడు చెరువు వద్ద ఉన్న తెలుగుతల్లి, అన్నమయ్య, శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాలకు పూలమాలలు వేసి నీరాజనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి, సభ్యులు కె.ఎస్.వి.ప్రసాద్,సయ్యద్ ఇస్మాయిల్, ఆంధ్రప్రదేశ్ సారస్వత పరిషత్ అధ్యక్షులు పింగళి పూర్ణచంద్రరావు, వినియోగదారుల సంఘం జిల్లా సభ్యులు ఏనుగుల సురేష్, సంస్కార భారతి జిల్లా కన్వీనర్ కత్తి రంగమన్నార్, నేచర్ సేవా ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్, కవులు, రచయితలు, భాషాభిమానులు, బుచ్చేశ్వరరావు, కరవది సుబ్బారావు, ఓరుగంటి ప్రసాద్, బి.ఎస్.ఎన్.ఎల్. శ్రీనివాసరావు, మువ్వా నాగేశ్వరరావు, యోబు, ఆళ్ళ భాస్కరరెడ్డి, ఆర్.టి.ఓ ఆఫీసు శ్రీను, గుర్రం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సాగు చేసిన అన్ని పంటలను నమోదు చేసుకోవాలి



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలో రైతులు సాగు చేసిన అన్ని పంటలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి దేవిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కంబాలపాడు గ్రామంలో ఈపంట నమోదును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2025 సీజన్లో సాగు చేసిన అన్ని పంటల వివరాలను రైతులందరూ సహకరించి వారి యొక్క పంటను ఈ పంట క్రింద నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ సంవత్సరం నుండి ఖాళీగా ఉన్న పంట పొలాలను కూడా సాగులో లేనట్టుగా వాటిని కూడా ఈ పంట నమోదు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. క్రాప్ ఇన్సూరెన్సు నమోదు చేయించుకున్నట్టువంటి ప్రతి రైతు తమ గ్రామ రైతు సేవా కేంద్రంని సంప్రదించి అక్కడ ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ప్రతి రైతు సాగు చేస్తున్న సర్వే నెంబర్ లోని విస్తీర్ణాన్ని ఈ పంట నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. రైతు సోదరులు అందరూ సహకరించి ఈ పంట నమోదు సెప్టెంబర్ 15 లోపల చేయించుకోవాలన్నారు.

# క్విస్ కళాశాలలో ఉత్సాహంగా జాతీయ క్రీడా దినోత్సవం



ఒంగోలు, మేజర్‌న్యూస్: హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ క్రీడ దినోత్సవం శుక్రవారం ఉత్సాహంగా జరిగింది. క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్ బాస్కెట్ బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతకు కళాశాల యాజమాన్యం ప్రోత్సాహకాలు అందజేసింది. ఈ సందర్భంగా కళాశాలలోని క్రీడాకారులు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడాకారులంతా ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ చేశారు. దేశంలోని ఎంతోమంది క్రీడాకారులకి ధ్యాన్ చంద్ స్ఫూర్తి అని ఆయన్ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని దేశానికి పతకాలు సాధించేంత ఎత్తుకు ఎదగాలని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి గారు అన్నారు. క్విస్ విద్యాసంస్థల్లో క్రీడలకు ఎప్పుడూ ప్రాధాన్యత ఉంటుందని, ఎంతోమంది విద్యార్థులు క్రీడల్లో రానిస్తున్నారని క్విస్ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి అన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాలేజి యాజమాన్యం గిడుగు వెంకట రామ్మూర్తి గారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి హనుమంతరావు, ఫిజికల్ డైరెక్టరీ విభాగానికి చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ చేసిన క్రీడాకారులు



## గీతాంజలి స్కూల్‌లో అంబరాన్నంటిన వినాయకస్వామి నిమజ్జన కార్యక్రమం

పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక విశ్వనాధపురంలోని గీతాంజలి స్కూల్లో వినాయకస్వామి నిమజ్జనవేడుకలు ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా గీతాంజలి పాఠశాలలో వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అనంతరం వినాయక లడ్డును రూ. 29,999 లకు దక్కించుకున్నారు. అనంతరం భరతనాట్యం, కోలాటం వంటి నృత్యాలు మరియు డీజే తో వినాయక స్వామిని సాగనంపి నిమజ్జనం పూర్తి చేశారు ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పిల్లలు ఎంతో ఉత్సాహంగా ఈ ఊరేగింపు జరుపుకునేందుకు సహకరించిన పోలీస్ సిబ్బందికి ధన్యవాదములు తెలిపారు. డైరెక్టర్ ప్రజ్వల, దుర్గాప్రసాద్, ప్రిన్సిపల్ ప్రశాంతి మరియు ఉపాధ్యాయ బృందం రంగులు చల్లుకుంటూ సంతోషంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పెట్రోల్ బంకుల్లో తనిఖీ

చీమకుర్తి,మేజర్‌న్యూస్: స్పెషల్‌డ్రైవ్‌లో భాగంగా చీమకుర్తి మండలంలోని బూదవాడ నందు గల షిరిడిసాయి పెట్రోల్ బంక్, యల్లయ్య నగర్ నందు గల స్వాతి పెట్రోల్ బంకును చీమకుర్తి మండల తహసీల్దార్ బ్రహ్మయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ నందు గల మౌలిక సదుపాయాలు అయిన డ్రింకింగ్ వాటర్ టాయిలెట్స్ ఎయిర్ కంప్రెసర్ మిషన్, పలు రికార్డులను తనిఖీ చేశారు. విద్యానగర్‌లోని గణేష్ గంగా వాటర్ ప్లాంట్ నందు మినరల్ వాటర్‌ను పిహెచ్,టిడిఎస్ టెస్టులు నిర్వహించి వాటర్ ప్లాంట్ నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. చీమకుర్తి పట్టణంలో గల ఎఫ్‌పి వడ్డెరపాలెం, రాంనగర్, విద్యా నగర్, నవాబుపేట గాంధీనగర్ ఏరియాలో గల రేషన్ షాపులను తనిఖీ చేసి స్టాక్ వివరాలు పరిశీలించారు.

## గ్యాస్ సిలిండర్ ప్రమాదాల నివారణకు గడపగడపకు తనిఖీలు

పొదిలి, మేజర్‌న్యూస్: గ్యాస్ సిలిండర్ ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం మరియు ఆయిల్ కంపెనీ వారు గడప గడపలో ఉన్న గ్యాస్ కనెక్షన్ లను తనిఖీ చేయమని ఆదేశించారు. అందులో భాగంగా శుక్రవారం కరుణ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న గ్యాస్ కనెక్షన్లను సిబ్బంది ప్రతి గ్రామం ప్రతి ఇల్లు తనిఖీ చేసి గడువు ముగిసిన పైపును ప్రభుత్వరంగ ఆయిల్ కంపెనీ వారిచే ధృవీకరించబడిన సురక్ష పైప్ ను తక్షణమే మార్చి ఆన్లైన్లో అప్డేట్ చేస్తారు. ఈ విధంగా తనిఖీ చేసి సురక్ష హెూస్ పైప్ ను మార్చిన తర్వాత అయిదు సంవత్సరాల వరకు సురక్షితంగా ఉంటుందన్నారు. అదేవిదంగా ఇప్పటివరకు ఈ కేవైసీ చేసుకోని వినియోగదారులకు కూడా ఇంటి వద్దనే ఈ కేవైసీ అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఒక్క సిలిండర్ మాత్రమే కలిగి రెండవ సిలిండర్ కావలసిన వారికి కూడా అప్పటికప్పుడే రెండవ సిలిండర్ ను ఏర్పాటు చేస్తారన్నారు. ఈ క్యాంపెయిన్ ఒక్కసారి మాత్రమే ఉంటుంది కావున గ్యాస్ వినియోగదారులు ఆఫీస్ వద్దకు రానవసరం లేకుండా మీ ఇంటి వద్దనే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వృద్ధులకు ఇంటి వద్ద రేషన్ పంపిణీ : తహసీల్దార్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మైనంపాడులో శుక్రవారం వృద్ధులకు వారి ఇంటి వద్ద సంత నూతలపాడు తహసీల్దార్ ఎస్.ఎల్. నారాయణ రెడ్డి రేషన్‌ను పంపిణీ చేశారు. ప్రతినెల 25వ తేదీ నుండి 31వ తేదీ వరకు వృద్ధులు, వికలాంగులకు, వారి ఇంటి వద్ద రేషన్‌ను రేషన్ డీలర్లు పంపిణీ చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు ఆదేశాలు ఇచ్చారు. ఇందులో భాగంగా మైనంపాడు గ్రామంలో రేషన్ షాపులను తహసీల్దార్ నారాయణరెడ్డి తనిఖీ చేసి తదుపరి వారి పరిధిలో వృద్ధులకు రేషన్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనంపాడు గ్రామాభివృద్ధి నాయకులు ఆళ్ల అవినాష్, మండల టిడిపి నాయకులు నల్లూరి గోపి, రేషన్ డీలర్ షేక్ కరిష్మా, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# పర్యాటక దినోత్సవం ఘనంగా నిర్వహించాలి: కలెక్టర్



## ప్రజాదర్బార్‌కు 25 అర్జీలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని మంగమూరు రోడ్డు మర్రిచెట్టు వద్ద గల సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్‌కు సంతనూతలపాడు నియోజవర్గ ప్రజల నుండి వివిధ సమస్యలపై ఈ మేరకు 25 అర్జీలు వచ్చాయి. సంతనూతలపాడు, మద్దిపాడు, చీమకుర్తి, నాగులుప్పలపాడు మండలాల ప్రజలు ఈ ప్రజా దర్బార్ కు విచ్చేసి తమ తమ సమస్యలపై ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ వివరి ంచి తదుపరి వినతి పత్రాలను అందజేశారు. సంబంధిత అధికారులకు వాటిని పంపించి ఆయా సమస్యలను పరిష్కరించనున్నట్టు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈ సంద ర్భంగా పేర్కొన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని గ్రామాలకు చెందిన టిడిపి నేతలు, ప్రజలు, ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సూర్య ప్రతినిధి బాపట్ల

ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె. వెంటనే మురళి అధికారులకు పలు సూచనలు చేశారు. శు క్రవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పర్యాటక దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెప్టెంబర్ 27వ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా బాపట్ల లోని సూర్యలంక బీచ్ లో సెప్టెంబర్ 26,27.28 తేదీలలో బీచ్ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమమునకు ప్రపంచ నలుమూలల నుండి పర్యాటకులు వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఎక్కువ సంఖ్యలో తెలుగు రాష్ట్ర ప్రజలు ఈ కార్యక్రమాన్ని తిలకించుటకు విచ్చేస్తారని అన్నారు.ఈ మూడు రోజులు పాటు జరిగే కార్యక్రమాల్లో తెలుగుదనం ఉట్టిపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతిరోజు వివిధ రకాల కార్యక్రమాలు ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాలను ఆహ్లాదకరమైన సముద్ర తీరంలో నిర్వహించుకోవడం చాలా ఆనందదాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకునే విధంగా ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి రాత్రి 9:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రపంచ పర్యాటక దినోత్సవ





వేడుకలలో బీచ్ క్రీడలు,పర్యాటక, సాంస్కృతిక, వినోద అంశాలను జోడించి జిల్లా ప్రత్యేకతను చాటేలా ఉండాలని ఆయన సూచించారు. మూడు రోజుల పాటు సాంస్కృతిక ప్రదర్శనలు, బీచ్ క్రీడలు, సంగీత నృత్య వినోదం, ఫుడ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాలు సందర్శకులను అలరించే విధంగా ఉండాలన్నారు. సంగీతం, నృత్యం, వినోదం వంటి కార్యక్రమాలను తెలుగు సినీ ప్రముఖులచే ఏర్పాటు చేయాలని, తద్వారా ఎక్కువమంది ఈ కార్యక్రమాలకు హాజరయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లేజర్, సాహసోపేతమైన విన్యాసాలు, గాలిపటాల ఎగరవేయటం, పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించడం, సెల్ఫీ పాయింట్లు మొదలగు వాటిని ఏర్పాటు చేయాలన్నారు. ఫుడ్ స్టాల్స్ లో భోజన ప్రియులను ఆకట్టుకునే విధంగా వివిధ రకాలైన తెలుగు సాంప్రదాయ వంటకాలను ఏర్పాటు చేయాలన్నారు. సందర్శకుల కోసం చేనేత, జీడిపప్పు ప్రాసెసింగ్, మత్స్యకార పనులను తెలియజేసే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. సూర్యలంక బీచ్ లో మూడు రోజుల పాటు జరిగే పర్యాటక దినోత్సవ కార్యక్రమాలకు వేలాది సంఖ్యలో సందర్శకులు ఇచ్చేస్తారని వారి కొరకు వాహనాల పార్కింగ్కు స్థలాలను నిర్దేశించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల ద్వారా సూర్యలంక బీచ్ పర్యాటక రంగంగా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్ జి గంగాధర్ గౌడ్, రాష్ట్ర పర్యాటక శాఖ డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు, పర్యాటక శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు లక్ష్మీ ప్రసన్న, బాపట్ల పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియ,మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని భాషలందు తెలుగు భాష లెస్స: కలెక్టర్



సూర్యా ప్రతినిధి బాపట్ల: అన్ని భాషలందు తెలుగు భాష లెస్స, తెలుగు భాషను బతకనిద్దాం, గౌరవిద్దామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. గిడుగు రామమూర్తి జన్మదినం, తెలుగు భాష దినోత్సవం శు క్రవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో జరిగింది. గిడుగు రామమూర్తి చిత్రపటానికి కలెక్టర్ పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. వ్యవహారిక తెలుగు భాష మరింత వినియోగంలోకి తీసుకురావాలని ఉద్యమం చేసిన గొప్ప చారిత్రాత్మక వ్యక్తి రామమూర్తి అని కలెక్టర్ ప్రశంసించారు. సవరం సామాజిక వర్గానికి లిపి సృష్టికర్త ఆయనేనని వివరించారు. 1863 లో జన్మించిన ఆయన విద్యను అభ్యసించే సమయంలో గ్రాంధిక ఏలుబడిలో ఉందన్నారు. దాన్ని వ్యతిరేకిస్తూ 17 ఏళ్ల వయసు నుంచి తెలుగు భాష కోసం ఉద్యమించిన గొప్ప ఉద్యమకారుడని వర్ణించారు. తెలుగు భాషను వ్యవహారిక భాష గా మార్చాలని ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. ఆయన కీర్తిని నేడు మననం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. గ్రాంధిక భాష లోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలని ఆంక్షలు ఉన్న సమయంలో తెలుగు భాష కోసం రామమూర్తి గొప్ప ఉద్యమాలు చేసిన పోరాట యోధుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మల్లికార్జున రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయలో కీడా దినోత్సవ వేడుకలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలుజువ్వలపాడు గ్రామంలో గల జవహర్ నవోదయ ప్రకాశం -2లో ప్రిన్సిపాల్ కె.బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ నాసరయ్య విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. క్రీడాకారుడు అనంతరం ధ్యాన్ చంద్ చిత్ర పటానికి పూలమాల వేసినివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులతో జాతీయ క్రీడా దినోత్సవం, భారత హాకీ క్రీడాకారుడైన ధ్యాన్ చంద్ గౌరవ సూచకంగా అతని పుట్టిన రోజైన ఆగష్టు 29 న జరుపుకుంటారు. ఈ దినోత్సవమును భారతీయ క్రీడాకారులు ప్రతి సంవత్సరం వేడుకగా జరుపుకుంటారు. ఈ రోజున ఉత్తమ క్రీడాకారులకు, శిక్షకులకు అవార్డులు ఇచ్చి గౌరవిస్తారని అన్నారు క్రీడల వల్లశారీరకంగా, మానసికంగా ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇవి ఊబకాయం తగ్గించి, గుండెను బలోపేతం చేస్తాయి, ఎముకలు, కండరాల పెరుగుదలకు తోడ్పడతాయి. ఒత్తిడిని తగ్గించి, మానసికస్థితిని మెరుగుపరుస్తాయి. జట్టుకృషి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి, ఏకాగ్రతను పెంచుతాయి అని విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్ శ్రీధర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాగార్జునకు జన్మదిన శుభాకాంక్షలు

మార్టూరు, మేజర్‌న్యూస్: అక్కినేని నాగార్జున జన్మదినం సందర్భంగా అభిమాని నాగభైరుపాలెం వాస్తవ్యులు గుంటూరు నివాసులు చిన్నం చలమయ్య స్థానిక అమ్మ ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం జరిపించారు. ప్రతి సంవత్సరం అక్కినేని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం జరిపిస్తున్న చలమయ్యకు ఆశ్రమ అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.





## వినాయక లడ్డు కైవసం చేసుకున్న ముస్లిం యువకుడు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ పుల్లయ్య కాంప్లెక్స్ బజార్లో వినాయక చవితి సందర్భంగా లడ్డు వేలం పాటం నిర్వహించడం జరిగింది. ఆసక్తికరంగా సాగిన ఈ లడ్డు వేలంపాటలో గిద్దలూరు పట్టణానికి చెందిన సయ్యద్ మునాఫ్ ముస్లిం యువకుడు రూ.33616లు వేలం పాటలో కైవసం చేసుకున్నాడు. మతసామరస్యానికి సోదర భావానికి చిహ్నంగా లడ్డు వేలం పాడడం జరిగిందని స్థానిక ప్రజలు కొనియాడారు.

# విద్వాన్ జ్యోతి చంద్రమౌళికి తెలుగు కీర్తి పురస్కారం



అద్దంకి, మేజర్‌న్యూస్: హైదరాబాద్ లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాల యం ( పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యా లయం)లో జరిగిన కార్యక్రమంలో విద్వాన్ జ్యోతి చంద్రమౌళి కి తెలుగు కీర్తి పురస్కారం అందించారు. తెలుగు భాషకు ఎంతో సేవ చేసి, గ్రంథాలలో వుండే గ్రాంధికభాష మాకొద్దు అంటూ వ్యావహారిక భాష కోసం , ప్రజల భాష కోసం పోరాటం చేసి, మనం ఏదైతే మాట్లాడుతున్నామో అదే రాతగా కూడా వుండాలని పోరాడి విజయం సాధించిన గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి ఉత్సవాలను తెలుగు భాషా దినోత్సవం గా నిర్వహించుకోవడం మన అదృష్టం గా భావిస్తున్నామని పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు అద్దంకి రాజా అన్నారు. భాష, సాహిత్యం, జానపద, చారిత్రక, శాసన పరిశోధనలో అత్యుత్తమ కృషి చేసిన విద్వాన్ జ్యోతి చంద్రమౌళికి తెలుగు కీర్తి పురస్కారం ఇవ్వడం మాకెంతో గర్వకారణంగా వుందని తెలిపారు. హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, కంచర్ల గోపన్న (రామదాసు) పదవ తరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు, గిడుగు వెంకట రామమూర్తి ముని మనుమడు గిడుగు వెంకట కృష్ణారావుల చేతుల మీదుగా విద్వాన్ జ్యోతి చంద్రమౌళికి దుశ్శాలువా, ముత్యాల హారం, సర్టిఫికెట్, మెమెంటో తో ప్రేక్షకుల కరతాళ ధ్వనుల మధ్య సత్కరించారు. వీరితో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుండి తెలుగు భాష కోసం కృషి చేసిన, చేస్తున్న మరికొంత మందికి ఈ పురస్కారం ప్రదానం చేశారు.

## మహిళలే వైసిపి బలం



పామూరు, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయయాత్ర వెనక నిలబెట్టే నిజమైన శక్తి మహిళలే అని గ్రామం నుంచి పట్టణం దాకా పార్టీ జెండా ఎగరేసేది మహిళలే అంటూ పామూరు ఎంపీపీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా మహిళా జోనల్ ప్రెసిడెంట్ గంగసాని లక్ష్మి అన్నారు.





# నకిలీ ఎరువులు, పురుగుమందుల నిల్వలపై నిఘా ఉంచాలి

**జేసి గోపాలకృష్ణ విస్తృత పర్యటన**

**రేషన్‌షాపు, సీతారామపురంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు తనిఖీ**

మద్దిపాడు, మేజర్‌న్యూస్: జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ శుక్రవారం మద్దిపాడు మండలంలో విస్తృతంగా పర్యటించారు. తొలుత జాయింట్ కలెక్టర్ గోపాలక్రిష్ణ సీతారామపురం గ్రామాన్ని సందర్శించి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌ను తనిఖీ చేశారు. కాలుష్యం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని బంక్ యజమానులకు తెలియజేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ట్యాంకుల్లో నిల్వ ఉంచిన పెట్రోల్, డీజిల్ నాణ్యతా ప్రమాణాలను పరిశీలించడం జరిగింది. పెట్రోల్ బంక్‌లో గాలి, నీరు, బాత్‌రూమ్ తదితర ఏర్పాట్లును పరిశీలించారు. తదుపరి మద్దిపాడు మండల కేంద్రంలో గల రేషన్ షాప్ ను సందర్శించి రేషన్ స్టాక్ రిజిస్టర్స్‌ను బియ్యం నాణ్యతను, స్టాక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా 65 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్‌పంపిణీ చేయడంలో భాగంగా పిన్నిటి నారాయణమ్మ(79) ఇంటికి జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ వెళ్లి రేషన్‌ను అందచేయడం జరిగింది. అనంతరం జాయింట్ కలెక్టర్ వెల్లంపల్లి గ్రామంలో పర్యటించి, జిల్లా వ్యవసాయ శాఖాధికారితో కలసి నందిని ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువులు, పురుగు మందుల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించారు. ఎరువులు అమ్మే విధానంను జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నకిలీ ఎరువులు, పురుగు మందులుపై ప్రత్యేక నిఘాపెట్టాలని, అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఎరువులను అధిక ధరలకు అమ్మే వారిపై, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఎరువులు, పురమందుల నిల్వలను తెలియజేస్తూ రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని ఎరువుల దుకాణం దారులకు సూచించారు. అనంతరం జెఎంఆర్ సినిమా దియేటర్‌ను తనిఖీ చేసి ప్రేక్షకులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీనివాస రావు, మండల అధికారులు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు మొక్కలే ఆధారం



దొనకొండ, మేజర్‌న్యూస్: మానవ మనుగడకు మొక్కల ఆధారమని వాటిని పెంచి పరిరక్షించుకునే బాధ్యత మనందరి పైన ఉందని జిల్లా లీగల్ సెల్ మాజీ అధ్యక్షుడు పరిటాల సురేష్ అన్నారు. దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆదేశాల మేరకు మండలంలోని ఇండ్లచెరువు గ్రామంలో శుక్రవారం పరిటాలసురేష్ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మానవ వాలి మనుగడకు మొక్కలు ఆధారమని మొక్కలు పెంచకపోతే ప్రమాదం పొంచి ఉంది అన్నారు. ఒజోన్ పొరను రక్షించాలి అంటే మొక్కలు విరివిగా నాటాలి వాటిని రక్షించుకోవాలన్నారు పచ్చదనం పరిశుభ్రత కోసం మనమందరం కృషి చేయాలి అన్నారు వాతావరణం సమతుల్యంగా ఉండాలంటే ప్రతిఒక్కరూ బాధ్యతగా వారి ఇంటి పరిసరాలలో మొక్కలు పెంచాలన్నారు. చెట్లు నరకడం వలన వర్షాలు సరిగ్గా పడవన్నారు. వర్షాలు సకాలంలో పడాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గెంపూడి చెంచయ్య పత్తి వెంకటేశ్వర్లు, అనంతరాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిమజ్జన సమయంలో అప్రమత్తంగా ఉండాలి



**నిమజ్జన ప్రక్రియలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి**

**చిన్న పిల్లలు సముద్రంలో దిగకుండా జాగ్రత్తలు పాటించాలి**

**సముద్ర తీరంలో పర్యటించిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**

**గజ ఈతగాళ్లకు ప్రత్యేకంగా టీ షర్టు పంపిణీ**

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: వినాయకచవితి ఉత్సవాల అనంతరం జరిగే విగ్రహ నిమజ్జనాల దృష్ట్యా జిల్లాలో నిమజ్జనాలు అధికంగా జరిగే కొత్తపట్నం తీర ప్రాంతాలను శుక్రవారం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పోలీసు అధికారులతో కలిసి సందర్శించారు. నిమజ్జన ప్రదేశాలను పరిశీలించి, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిమజ్జనం జరుగుతున్న ప్రదేశాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసు శాఖ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ముఖ్య నిమజ్జనల వద్ద డ్రోన్లు, సీసీ కెమెరాల ద్వారా నిఘా ఉంచటం, భద్రతా దళాలు, స్పెషల్ బృందాలు కూడా విధుల్లో భాగంగా పాల్గొన్నాయి. తీరంలోని పలు ప్రాంతాల్లో నిమజ్జన ప్రక్రియ సజావుగా, భద్రతతో జరిగేందుకు అవసరమైన జాగ్రత్తలు, ప్రత్యేక ఏర్పాట్లపై పోలీసులు అధికారులకు పలు సూచనలు అందజేశారు. విగ్రహాల నిమజ్జనాల్లో ఎలాంటి అపశ్రుతులు లేదా అవాంతరాలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రమాదాలు సంభవించకుండా అన్ని భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. నిర్దేశిత సమయాల్లోనే నిమజ్జనాలు జరగేలా చూడాలని, ట్రాఫిక్‌ను సమర్ధవంతంగా నియంత్రించాలని, భక్తులు ఎక్కువ లోతులోకి వెళ్ళకుండా, చిన్న పిల్లలు సముద్రంలో దిగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా, పోలీసులు, మెరైన్ పోలీసులు కలసి విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో గజఈతగాళ్లను నియమించి, లైఫ్ జాకెట్లు సిద్ధంగా ఉంచామని వివరించారు. గ్రామంలో వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్యంతో బాధపడుతున్నవారిని దృష్టిలో ఉంచుకొని, డీజే సౌండ్, మైకులను గ్రామంలో ఉపయోగించకుండా గ్రామం బయటే ఆపుకుని, అక్కణ్ణుంచి నిమజ్జనానికి బయలుదేరాలి. భక్తులు పోలీసులకు సహకరిస్తూ, సూచనలను పాటిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా పూర్తి చేయాలన్నారు. నిమజ్జన కార్యక్రమాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయకచవితి సందర్భంగా జిల్లావ్యాప్తంగా భక్తులు ప్రతిష్ఠించిన విగ్రహాలను కాలువలు, చెరువులు, నదుల వంటి నిమజ్జన ప్రదేశాల్లో ముందుగానే గుర్తించామని, అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ స్టేషన్ అధికారులు కట్టుదిట్టమైన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి రమణకుమార్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు, కొత్తపట్నం ఎస్సై సుధాకర్, వెంకట కృష్ణయ్య, మెరైన్ ఎస్సై సుబ్బారావు, సిబ్బంది ఉన్నారు.



# ఎమ్మెల్యే దామచర్లను కలసిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు సునీత



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో దళిత, గిరిజనుల అభ్యున్నతికి కృషిచేస్తానని నూతనంగా నియమితులైన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు సునీత శ్రీహరి అన్నారు. నూతనంగా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలుగా నియమితులైన ఆమె శుక్రవారం ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నామినేటెడ్ పదవుల భర్తీలో మహిళలకు అధిక ప్రాధా న్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో దళిత గిరిజనుల సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు సూచించారు. పార్టీలకు అతీతంగా దళిత గిరిజనులకు సేవలు అందించి ప్రభుత్వానికి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే దామచర్ల ఆకాంక్షించారు. ఈ పదవి వచ్చేందుకు కృషి చేసిన ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్‌రావుకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు పొన్నర్సు మురళి కృష్ణ, డివిజన్ అధ్యక్షులు జీ. బాబురావు, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పి. నాయబ్ రసూల్, దళిత, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# మాతృభాషను కాపాడుకోవాలి

**ఘనంగా గిడుగు వెంకట రామమూర్తి జయంతి వేడుకలు**

**ఘన నివాళులర్పించిన జేసి గోపాలకృష్ణ**



ఒంగోలు, మేజర్‌న్యూస్: మాతృభాష అయిన తెలుగు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్లో ఆయన చిత్రపటానికి జాయింట్ కలెక్టరుతో పాటు డిఆర్ఓ బి.చిన ఓబులేసు, ఇతర అధికారులు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చి, నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్నీ, వీలునూ తెలియచెప్పిన మహనీయుడు గిడుగు వెంకట రామమూర్తి అని కొనియాడారు. ఆయన జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. అధికారిక కార్యక్రమాలలోనూ ఉత్తర ప్రత్యుత్తరాలలోనూ తెలుగు భాషకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన చెప్పారు. తెలుగు భాషలోని మాధుర్యాన్ని ప్రతి ఒక్కరూ ఆస్వాదించాలని ఆయన పిలుపునిచ్చారు. తాను సివిల్స్ పరీక్షలు సైతం తెలుగులోనే రాసిన విషయాన్ని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రవి, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## మహాగణపతి కలశం వేలంపాట రూ.19,10,000లు

### కలశం దక్కించుకున్న ముత్యాల భారతినారాయణరెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యాలూరివరిపల్లె గ్రామంలో వినాయకచవితి సందర్భంగా శ్రీలక్ష్మిగణపతి దేవస్థానం ఆవరణలో ప్రతిష్ఠించిన మహాగణపతి నిమజ్జనం సందర్భంగా విగ్రహ ప్రతిష్ఠ కళశానికి శుక్రవారం జరిగిన వేలంపాటలో అయ్యాలూరివారిపల్లె పంచాయతీ సర్పంచ్ ముత్యాల భారతినారాయణరెడ్డి దంపతులు రూ.19,10,000లు వేలంపాటలో కలశం దక్కించుకున్నారు. ఈసందర్భంగా గణపతి ఉత్సవ కమిటీ ప్రతినిధులు గ్రామపెద్దలు ప్రముఖులు వేలంపాటలో కలశం దక్కించుకున్న ముత్యాల భారతినారాయణరెడ్డి దంపతులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం భారతినారాయణరెడ్డి దంపతులు కలశం ఎత్తుకుని మేళతాళాలు అభిమానుల హర్షధ్వానాల మధ్య ఊరేగింపుగా ఇంటికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ముత్యాల భారతినారాయణరెడ్డి దంపతులను కుటుంబసభ్యులు, అభిమానులు, ప్రముఖులు అభినందించారు.

## ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం నందు మండలంలోని కరేడు, చాకిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేయుచున్న ఆరోగ్య కార్యకర్తలకు యువిన్ పోర్టల్ వ్యాధి నిరోధక టీకాల డిజిటలైజేషన్ శిక్షణ కార్యక్రమం శుక్రవారం జరిగింది.పుట్టిన బిడ్డ నుండి 5 ఏళ్లు లోపు పిల్లల వ్యాధి నిరోధక టీకాల సర్టిఫికేట్ డిజిటలైజేషన్ చేయబడుతుందని, 5 ఏళ్లు పూర్తయిన వెంటనే వారికి సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుందని ఆరోగ్య కార్యకర్తలకు యాప్‌లో ఏ విధంగా నమోదుచే యాలో తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలు అందరూ టీకాలు వేసిన వెంటనే యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. అలాగే కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆత్మకూరులో గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు టీకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూ విన్ కోఆర్డినేటర్ డానియల్, జిల్లా ఎక్స్టెన్షన్ ఎడ్యుకేషన్ అధికారి నరసింహారావు, జిల్లా ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ షైనీ, కరేడు వైద్యాధికారి డాక్టర్ ఏ.అనిల్ కుమార్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గణనాథుడి పూజల్లో దద్దాల



పామూరు, మేజర్ న్యూస్: మండలంలోని మోపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన గణేశ మండపాన్ని కనిగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ శుక్రవారం సందర్శించారు. విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి వినాయక అనుగ్రహంతో ప్రజలందరికీ శుభం కలగాలని ఆకాంక్షించారు. కమిటీ సభ్యులు దద్దాల నారాయణ యాదవ్‌ను దుశ్శాలువ, పూలదండతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షుడు గంగాసాని హుస్సేన్ రెడ్డి, చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, శ్రీరామ శ్రీనివాసులు, ఆవుల భాస్కర్ రెడ్డి, షేక్ గయాజ్, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, మితికాల బాలకృష్ణ, గోడి నారాయణ రెడ్డి, అమ్మవరపు మోహన్ రెడ్డి, బోట్ల హజరత్, బోయల మాధవరెడ్డి, రహీమ్, పాలకొండు రమణరెడ్డి, బోయల సురేష్, బోయల మహేంద్ర రెడ్డి, కల్లూరి జగన్ మోహన్ రెడ్డి, బోయల ప్రవీణ్ రెడ్డి, ఎరువా అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగేళ్లలో లేని అభివృద్ధి ఆరు నెలల్లో చేసి చూపిస్తాం

**చైర్మన్ మించాల సాంబశివరావు**

**ప్రశాంతంగా ముగిసిన కౌన్సిల్ సమావేశం**

**ఒక అంశం మినహా 28 అంశాలు ఆమోదం**

**ఎమ్మెల్యే కొండయ్య సారధ్యంలో 33 వార్డుల అభివృద్ధి**



చీరాల, మేజర్‌న్యూస్: రాజకీయ పార్టీలకు అతీతంగా పట్టణంలోని 33 వార్డులు అభివృద్ధి చేయాలని లక్ష్యంతో చీరాల శాసనసభ్యులు ఎంఎం కొండయ్య తమకు అనేక సార్లు సూచించారని అయితే గతంలో నాలుగేళ్లలో జరగని అభివృద్ధిని ఇప్పుడు 6 నెలల్లో చేసి చూపించి ప్రజలకు తమ పరిపాలనపై నమ్మకం కలిగేలా చేస్తామని మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అన్నారు. శుక్రవారం చీరాల మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశపు హాలులో కౌన్సిల్ సాధారణ సమావేశం, అత్యవసర సమావేశం చైర్మన్ మించాల సాంబశివరావు అధ్యక్షత జరిగింది.సమావేశంలో కౌన్సిల్ సభ్యుల ఆమోదం కోసం 29 అంశాలతో కూడిన అజెండాను అధికారులు సభలో ప్రవేశ పెట్టారు. సమస్యల ప్రాధాన్యత క్రమంలో పార్టీలకు అతీతంగా చీరాల మున్సిపాలిటీలోని 33వార్డల అభివృద్ధికి అన్ని చర్యలు చేపడుతున్నట్లు చీరాల మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అన్నారు. సమావేశానికి ముందుగా చైర్మన్ సాంబ శివ రావు గత కౌన్సిల్ సమావేశంలో ఆయా వార్డ్‌లలో కౌన్సిల్ సభ్యులు లేవనెత్తిన అంశాలు సమస్యల పై అధికారులు వివరణ ఇచ్చారు. అనంతరం జీరో అవర్స్ నిర్వహించారు. జీరో అవర్స్‌లో పలువురు కౌన్సిల్ సభ్యులు ఆయా వార్డ్‌లలోని సమస్యల పై గళమేతేరు ఈక్రమంలో వైసీపీ కౌన్సిల్ సభ్యులు జైసన్ బాబు సభలో మాట్లాడుతూ తమ వార్డులో సమస్యల పై అనేక మార్లు అధికారులు చైర్మన్ దృష్టికి తెలుకొచ్చామని ఐన సమస్యలు పరిష్కారం కావడంలేదన్నారు.కొన్ని వార్డ్‌ల పైనే ఫోకస్ చేయకుండా అన్ని వార్డుల అభివృద్ధి పైన దృష్టిసారిస్తే బాగుటుందన్నారు. వైసీపీ కౌన్సిల్ ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డ్‌లలో ఎటువంటి అభివృద్ధి చేయవద్దు అన్ని స్థానిక ఎమ్మెల్యే కొండయ్య చెప్పినట్లు తమకు తెలిసిందన్నారు. వెంటనే స్పందించిన చైర్మన్ ఎలా తెలిసిందో చెప్పాలంటూ ఇటువంటి అపోహలను నమ్మవద్దన్నారు.పార్టీలరహితంగా అన్ని వార్డులలో అభివృద్ధి చేస్తామన్నారు. ఇందులో ఎలాంటి సందేహం అవసరం లేదన్నారు. అనంతరం సమావేశంలో ప్రవేశపెట్టిన 29 అంశాల పైన సభలో సుదీర్గంగా చర్చసాగింది ఒక్క అంశం మినహా మిగిలిన 28 అంశాలు కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. మరోవైపు అత్యవసర సమావేశంలో ప్రవేశపెట్టినా కుందేరులో గుర్రపు డెక్క తొలగింపునకు 40లక్షల కేటాయించాలన్న ఎమ్మెల్యే కొండయ్య ప్రతిపాదనకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశం అనంతరం చైర్మన్ సాంబ శివరావు మాట్లాడుతూ గత కౌన్సిల్ సమావేశాలకు బిన్నంగా కౌన్సిల్ సమావేశాల హుందాతనాన్ని, ప్రజల నమ్మకాన్ని పెంపొందించేలా నడుచుకుంటా మన్నారు. ఆయా వార్డ్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న కౌన్సిల్ సభ్యుల లేవనెత్తిన ప్రతి అంశాన్ని, సమస్యలను కచ్చితంగా పరిష్కారం చూపుతామన్నారు. తద్వారా ప్రజలకు జవాబు దారిగా పనిచేస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, డిఈ రఘురాం, సీనియర్ అసిస్టెంట్ సూచ్చేంద్ర, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేరాలను నియంత్రించాలి

**గణేష్ నిమజ్జన వేళ అప్రమత్తంగా ఉండాలి**

**పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్**

**పోలీసు స్టేషన్ల పరిసరాలు, పలు రికార్డులు పరిశీలన**




కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : నేరాలను నియంత్రించాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. శనివారం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీసు స్టేషన్ నిర్వహణ, పరిసరాలు, సిబ్బంది పనితీరు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, కేసు డైరీలు, క్రైమ్ మ్యాప్ మరియు పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. బీచ్ ప్రాంతాల్లో తరచూ యాత్రికులు, భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, నేర నియంత్రణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని, చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. సిబ్బంది తరచుగా గ్రామాల్లో పర్యటించి స్థానిక పరిస్థితులపై అవగాహన కలిగి ఉండాలని, ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్ సిబ్బందితో మాట్లాడి వారి ఉద్యోగ బాధ్యతలతో పాటు, వ్యక్తిగత సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. వినాయక నిమజ్జన వేళ అప్రమత్తంగా ఉండాలని, నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా, భద్రతతో సాగేందుకు చర్యలు తీసుకోవాలని కొత్తపట్నం ఎస్సైకి ప్రత్యేకంగా సూచనలు చేశారు. సముద్రం వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ముందస్తుగా పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, రాకపోకలు సజావుగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా ఎస్పీ వెంట ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కొత్తపట్నం ఎస్సై సుధాకర్, సిబ్బంది ఉన్నారు.


(ఫైల్‌ఫోటో)

## హరికృష్ణకు గొట్టిపాటి లక్ష్మి ఘన నివాళి

దర్శి, మేజర్‌న్యూస్ : నిండైన ఆత్మీయతతో చెరగని చిరునవ్వుతో ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న కీర్తిశేషులు నందమూరి హరికృష్ణ ఏడో వర్ధంతి సందర్భంగా ఆయనకు దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఘన నివాళులర్పించారు. నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నాను. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులుగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యులుగా ప్రజలకు విశేష సేవలందించారు. సినీ రంగంలోనూ తనదైన నటనతో తెలుగువారిని అలరించారు. రాజకీయ రంగానికి వారు చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకుఉన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా హరికృష్ణ పని చేస్తూ రైతులకు ఉపయోగకరంగా ఉండే ట్రాక్టర్ల పై టాక్స్‌ను రద్దు చేసిన ఘనత హరికృష్ణ కే దక్కుతుందన్నారు. ఆయన త్యాగాలను ఎన్నటికీ మరువలేనివని డాక్టర్ లక్ష్మి అన్నారు.

## దుకాణాల్లో తహసీల్దార్ ఆకస్మిక తనిఖీ



తర్లుపాడు, మేజర్ న్యూస్: మండలకేంద్రం అయిన తర్లుపాడు గ్రామంలో తర్లుపాడు తహసీల్దార్ కెకె కిషోర్ కుమార్ భాగ్యలక్ష్మి ఫిల్లింగ్ పెట్రోల్ బంక్, శ్రీ సాయి శ్రీనివాస ఎరువుల దుకాణంను అరుణ ఇండైన్ గ్యాస్ గోడౌన్‌ను, తర్లుపాడులో గల రెండు రేషన్ దుకాణంను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ డిజిల్ క్వాలిటీని, పెట్రోల్ కొలతలను, పెట్రోల్ బంక్‌లో అన్ని సదుపాయాలు అగ్ని సామాగ్రిని పరిశీలించారు, శ్రీ సాయిశ్రీనివాస ఎరువుల దుకాణంలో గల గౌడాన్‌లో యూరియా సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. అరుణ ఇండియన్ గ్యాస్ గౌడాన్‌ను తనిఖీ చేసి గ్యాస్ సంబంధిత వివరాలు తెలుసుకున్నారు. దుకాణ యజమానులకు తగు సూచనలు తెలిపారు చట్టానికి విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి రెడ్డి, విఆర్‌ఓ షరీఫ్, విఆర్‌ఏ చెన్నయ్య పాల్గొన్నారు.

# మూడో విడత రీసర్వే వేగవంతం చేయాలి: ఆర్డీవో రామలక్ష్మి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల పరిధిలో మూడో విడత భూముల రీ-సర్వే వేగవంతం చేయాలని రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి ఎన్ రామలక్ష్మి తెలిపారు.శుక్రవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు రెవెన్యూ కార్యాలయంలో మండల,గ్రామ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఆర్డిఓ రామలక్ష్మి మాట్లాడుతూ మండలం పరిధిలో మిగిలి ఉన్న ఆరు గ్రామాలకు చెందిన భూములను రీ-సర్వే చేయాలని ఆమె అధికారులు సూచించారు. ఓలేరు, పెసర్లంక, పెదలంక,పెదపులివర్రు, వెల్లటూరు, అద్దేపల్లి గ్రామాలకు చెందిన పొలాల వెరిఫికేషన్ చేసి రికార్డులు అప్డేట్ చేయాలని ఆమె పేర్కొన్నారు. భూములకు సంబంధించిన రైతులను పొలాలకు పిలిపించి సర్వే చేయాలని,వారి వద్ద ఉన్న ధృవపత్రాలను తీసుకోవాలని,ఆన్లైన్ కానీ భూములను ఎఫ్ పి ఓ ఎల్ ఆర్ లో తక్షణమే అప్లై చేయాలని ఆమె తెలిపారు.అదేవిధంగా అన్నదాత సుఖీభవ ఇన్ ఎలిజిబుల్ లిస్టు ని త్వరిత గతిన పూర్తి చేయాలని,సుమోటో కుల ధృవీకరణ పత్రాలను నిర్ణీత ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమ ంలో తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు,డిప్యూటీ తహసిల్దార్ శాంత లక్ష్మి,ఆర్డీవో కార్యాలయ డిఐఓ, ఇన్చార్జ్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ మరియు విఆర్వోలు మండల,గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు. ఎఫ్ పి ఎల్ ఆర్ అర్జీలను ఆన్లైన్ చేయు క్రమంలో ఉన్నతాధికారులు మీనమేషాలు లెక్కించటం పట్ల ఆర్డీవో రామలక్ష్మి అసహనం వ్యక్త పరిచారు.



## టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపేటలోని టీడీపీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి మొత్తం 90 అర్జీలు వచ్చాయి. అందులో 65 అర్జీలు ఇళ్ల స్థలాల కోసం, పెన్షన్లకోసం 20 అర్జీలు, ఇతర సమస్యలకోసం 5 అర్జీలు అందాయి. ప్రజల నుంచి చీరాల తెలుగుదేశం పార్టీ అధి కార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ అందుకున్నారు. వచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపుతామని ఆయన అన్నారు. కార్యక్రమంలో చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, కారంపూడి పద్మిని, నాగలక్ష్మి, గాయత్రి, సయ్యద్ బాబు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అతివేగంగా వస్తున్న కారు ఢీకొని వ్యవసాయ పనులకు వెళ్తున్న రైతు కూలీ మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన భట్టిప్రోలు సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది.భట్టిప్రోలు ఎస్ఐ ఎం శివయ్య తెలిపిన వివరాల ప్రకారం భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని అద్దేపల్లి గ్రామానికి చెందిన రంగిశెట్టి జయచంద్ర రావు(55)ఉదయం 9 గంటలకు సైకిల్ పై 216 జాతీయ రహదారి మీదుగా పొలంలో నాటు వేస్తున్న మహిళలకు మంచినీరు సైకిల్ పై తీసుకు వెళుతున్నాడు.ఈ నేపద్యంలో చెరుకుపల్లి నుండి రేపల్లె వైపుకు 80 కిలోమీటర్ల వేగంతో వస్తున్న కారు సైకిల్ పై వస్తున్న జయచంద్రరావు ను ఢీకొట్టింది.ఈ సంఘటనలలో జయచంద్రరావు అక్కడికక్కడే మృతి చెందాడు.మృతునికి భార్య,వివాహాలు జరిగిన ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుని భార్య అన్నపూర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేర కేసు నమోదు చేసి, మృతదేహానికి శవపంచనామా నిర్వహించి,పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ ఐ శివయ్య తెలిపారు.

## జనసేన అధినేత వ్యాఖ్యలు హర్షణీయం

**- భవనాసి వెంకట రామాంజనేయులు**



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాబోయే 15 సంవత్సరాలు అటు కేంద్రంలోను ఇటు రాష్ట్రంలోను బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కొనసాగుతుందని మోడీ ప్రభుత్వం దేశ ప్రజల ఆదరాబీమానలను పుష్కలంగా అందుకుందని వ్యాక్యనించడం హ ర్శించ దగ్గ విషయం ఇందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి బిజెపి పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము ఎన్డీఏ కూటమి అధికారంలో రావడానికి బీజేపీ, జనసేన, టీడిపి ప్రజలకు సుపరిపాలన అందిస్తాయి అని తెలియచేస్తున్నాను.

## బాలల సమగ్రాభివృద్ధే బంగారు బాల్యం లక్ష్యం




కనిగిరి, మేజర్‌న్యూస్: బాలల సమగ్ర అభివృద్దే బంగారు బాల్యం లక్ష్యమని తహశీల్ధార్ ఏవి రవి శంకర్ అన్నారు. శుక్రవారం కనిగిరి మండలం ఎరువారిపల్లి గ్రామంలో బంగారు బాల్యం కమిటి, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బాలల హక్కులు, బాల్య వివాహాల నివారణ, విద్యా ప్రాధాన్యత, బాలికల రక్షణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా తహసీల్దార్ ఎవి రవిశంకర్ మాట్లాడు తూ బాలల సమగ్ర అభివృద్ధి కొరకు గత సంవత్సరం ఇదే రోజున మంత్రి డోలా బాల వీరాంజనేయులు, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా, నోబెల్ అవార్డు గ్రహీత కైలాస సత్యార్థి చేతుల మీదగా ప్రారంభించబడిన బంగారు బాల్యం కార్యక్రమం ద్వారా గత ఒక సంవత్సరం కాలంలో అనేక గ్రామాలలో బాల్య వివాహాలు అరికట్టబడి,బాలల హక్కులపై అవగాహన విస్తృతమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దమ్ము వెంకటయ్య, ఆర్ఐ సుధాకర్, విఆర్ఓ ప్రసాద్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సాంబశివ ప్రసాద్, గ్రామ బంగారు బాల్యం కమిటి సభ్యులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, రిటైర్డ్ ఎంఈఓ నాగిరెడ్డి, సచివాలయం సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, మహిళా సంఘాలు, గ్రామస్థులు, విద్యార్డులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ షేక్ అబ్దుల్ బషీర్ సేవలు చిరస్మరణీయం



కనిగిరి, మేజర్‌న్యూస్: దివంగత నేత కామ్రేడ్ షేక్ అబ్దుల్ బషీర్ చిరస్మరణీతయుడని మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి ఎన్జీవో కార్యాలయంలో శుక్రవారం అబ్దుల్ బషీర్ 5వ వర్ధంతిని ఎన్జీఓ సంఘాలు, నాయకులు, కుటుంబ సభ్యులు, అభిమానులు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఉద్యోగ వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. రాష్ట్ర స్థాయిలో పనిచేసి కనిగిరికి గుర్తింపు తెచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. సిపిఐ రాష్ట్ర నాయకులు సయ్యద్ యాసిన్, రవీంద్రబాబులు మాట్లాడుతూ నీతి, నిజాయితీ, నిబద్ధత, పోరాట ప్రతిమ గల వ్యక్తి అబ్దుల్ బషీర్ అని కొనియాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల పక్షాన సమస్యలు కోసం అనేక పోరాటాలు చేసి విజయం సాధించారని తెలిపారు. ఉద్యోగస్తుల హక్కుల కోసం బషీర్ అనేక పోరాటాలు చేశారని తెలిపారు. అనంతరం బషీర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. గార్లపేట రోడ్డులో గల వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఓ నాయకులు హజరత్ అలీ, సింగంపల్లి రాంప్రసాద్, కనిగిరి అభివృద్ధి కమిటీ చైర్మన్ ధూళిపాళ్ళ మల్లికార్జున్, వివిధ సంఘాల నాయకులు నాయబ్ రసూల్, గయాజ్, మస్తాన్ వలి, గుడ్ హెల్ప్ రమేష్ బాబు, నవ కుమార్ జలీల్, సుమైర్, హన్ను, బన్ను, హరిబాబు, నారాయణ, మస్తాన్, నాసర్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్లో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



కొండేపి, మేజర్‌న్యూస్: తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమం మండలంలోని ముప్పవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.కోటిరెడ్డి మాట్లాడుతూ గ్రాంథిక భాష నుండి వ్యవహారిక భాషలోనికి తీసుకురావడానికి విశేష కృషి చేసిన గిడుగు రామ్మూర్తి పంతులు కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా జరిగిన తెలుగు కవితల పోటీలో 'అమ్మ' కవిత ప్రథమ బహుమతి సాధించింది. తెలుగు భాషలో విశేష కృషి చేసిన ప్రముఖ కవుల ఫోటోలను తెలుగు ఉపాధ్యాయులు గవిని శివశంకర్ ఆధ్వర్యంలో ప్రదర్శించడమైనది. ఈ సందర్భంగా తెలుగు భాష గొప్పతనాన్ని విశిష్టతను ప్రముఖ రచయిత, ఉపాధ్యాయులు ప్రసాద్ వివరించారు. అనంతరం ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ పుట్టినరోజు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయురాలు జ్వాలా లక్ష్మి క్రీడా దినోత్సవం విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీదేవి, చారి, రాజ్యలక్ష్మి, శ్రీలక్ష్మి, అనురాధ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## అభ్యాసన సామర్థ్యాల పరిశీలన

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని చక్రాయపాలెం జడ్పీ పాఠశా లలో విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యాలను డైట్ మైనంపాడు అధ్యాపకులు రామక్రిష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, విద్యార్థుల సంఖ్య, కనీస అభ్యసన సామర్థ్యాలు, బోధనోపకర ణాల వినియోగం, డిజిటల్ బోర్డులు పాండేషన్ అండ్ఆటరసీ కార్యక్రమాలు, టీచర్ హ్యాండ్ బుక్, మూల్యాంకన పుస్తకాలు, సిలబస్, తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. పాఠశాల నిర్వహణ, బోధన, ఎన్రోల్ మెంట్ పెరుగుదల పట్ల సంతృప్త వ్యక్త పరిచిచాడు. ఎన్ రోల్ మెంట్ పెంచినం దుకు ఉపాధ్యాయులను అభినందిచారు. కార్యక్రమములో ఎం ఈ ఓ- 2,ప్రా ఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సీఆర్పి లు పాల్గోన్నారు.




## ఘనంగా మాతృభాషా దినోత్సవ వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు మాతృభాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.శ్రీనివాస్ రెడ్డి మాతృభాష దినోత్సవం గొప్పతనం గురించి విద్యార్థులకు తల్లిదండ్రులకు చాలా చక్కగా వివరించడం జరిగింది. తెలుగు భాషకు గౌరవం తెచ్చిన మహానుభావుని స్మరించుకోవడమే ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సి.హెచ్.శ్రీనివాస్ రెడ్డి, వెంకటలక్ష్మి, పర్వీన్, మంజు, రేఖ, అంజలి, శైలజ ,రాధిక, రషీదా, శివకుమారి, మాధవి, రవికుమార్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## జగన్నాథపురం పాఠశాలలో...

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని జగన్నాధపురం పాఠశాలలోని వ్యవహారిక భాషా పితామహుడు శ్రీ గిడుగు వెంకట రామ్మూర్తి గారిజన్మదినసందర్భంగా ఈరోజు తర్లుపాడు మండలం జగన్నాధపురం పాఠశాలలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. గిడుగు రామ్మూర్తి జన్మదినాన్ని ఆగస్టు 29న తెలుగు భాష దినోత్సవంగా జరుపుకుంటారని ఆ మహనీయుడు గురించి జగన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గుత్తి వెంకట సుబ్బయ్య 64వ వర్ధంతి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆణుమల్లి పేటలో కీ.శే.గుత్తి వెంకటసుబ్బయ్య 64వ వర్ధంతి సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా డి.శివ శంకరప్ప భాద్యత వహించి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కే తలమనికమైన వేటపాలెంలోని సారస్వత నికేతనం గ్రంథాలయమునకు తొలి కార్యదర్శిగా వెంకటసుబ్బయ్య విశేష సేవలందించారని, వేటపాలెం దేవాంగ విద్యానిధిని స్థాపించి, నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని అన్నారు. సభ ప్రారంభకులుగా సాదు వెంకటరత్నం మాట్లాడుతూ, విద్యార్థులను ప్రోత్సహిస్తూ వ్యాయామా శాలలను ప్రారంభించి సాము విద్యలలో శిక్షణ ఇప్పించేవారని, బాల్యంలో బండ్ల బాపయ్య విద్యాసంస్థలో విద్యార్థి అయి అదే విద్యాసంస్థలో చేనేత ఉపాధ్యాయులుగా (క్రాఫ్ట్ టీచర్) విధులు నిర్వహించారని, స్కౌట్లో కూడా విద్యార్థులకు శిక్షణ ఇప్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గౌరబత్తుని రవిబాబు, గుత్తి శ్రీనివాసబాబు(మునసబు) గుత్తి మల్లికార్జున రావు, మహంతి, షణ్ముఖ, నాశిక శారద పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



# ఘనంగా ధ్యాన్‌చంద్ జన్మదిన వేడుకలు



రేపల్లె, మేజర్‌న్యూస్: వ్యాయామం అనేది జీవితంలో ప్రధాన అంశంగా చేర్చుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి సి రవిచంద్ర కుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక శ్రీ. ఏ. బి. ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వ్యాయామ విద్యా విభాగం ఆధ్వర్యంలో ధ్యాన్ చంద్ జన్మదిన వేడుకను జాతీయ క్రీడా దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. ముందుగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ డాక్టర్ టి సి రవిచంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి తప్పని సరిగా ఏదో ఒక ఆటను ఎంపిక చేసుకొని ఆడాలని కోరారు. రసాయన శాస్త్ర అధ్యాపకులు డా. వి. వి. రవీంద్ర ధ్యాన్ చంద్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. బి.ఏ తృతీయ సంవత్సరం చదువుచున్న విద్యార్థి పి. ప్రిన్స్, ధ్యాన్ చంద్ ఔన్నత్యం గురించి మాట్లాడాడు. అనంతరం వ్యాయామ విభాగాధిపతి డా. ఎమ్ బుజ్జిబాబు క్రీడలలో ప్రావీణ్యం ఉన్న డా. ఎమ్ నర్సయ్య, రసాయన శాస్త్ర అధ్యాపకులు, డా. ఎమ్ దాసు, హిస్టరీ అధ్యాపకులను శాలవా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యమంలో రసాయన శాస్త్ర విభాగాదిపతి బి. కోటేశ్వరరావు, ఆంగ్ల అధ్యాపకులు కె. బాలాగురవయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



## గుడిపాటిపల్లిలో 'పొలంబడి'

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గుడిపాటిపల్లి గ్రామంలో వ్యవసాయశాఖ వారు ఇండిగాప్ పొలంబడి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి శిల్ప మాట్లాడుతూ ఆరవ వారం శిక్షణా కార్యక్రమంలో భాగంగా రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలుపుతూ భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతుల డైరీలు ఇంటర్నల్ ఆడిట్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో ఇంటర్నల్ ఆడిటర్, గ్రామ వ్యవసాయ సహాయకులు అచ్చాల లత శ్రీ, రైతులు పాల్గొన్నారు.



## సర్వేను త్వరగా పూర్తి చేయాలి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వామిత్వ సర్వేను త్వరగా పూర్తి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా తెలిపారు. శుక్రవారం మండలంలోని మొగుళ్ళూరు, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న స్వామిత్వ సర్వేను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సచివాలయ సిబ్బంది బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలని స్వామిత్వ సర్వే పారదర్శకంగా నిర్వహించాలని నిర్వహించడంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, పంచాయతీ కార్యదర్శి కొండయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అన్నసంతర్పణ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో పాలకేంద్రం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని ఘనంగా పూజలు నిర్వహించారు. 1000 మంది భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. బాల గణేష్ యూత్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తెలుగు భాష అజరామం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనంను ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చిన ఘనత తెలుగు భాష ఉద్యమకారుడు గిడుగు వెంకట రామమూర్తి అని ప్రధానోపాధ్యాయురాలు సుభాషిణి అన్నారు. కర్లపాలెం మండలంలోని జిల్లా పెదగోళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం,గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గిడుగు వారికి ఘన నివాళులర్పించారు. క్రీడా దినోత్సవం పురస్కరించుకుని ధ్యాన్ చంద్ చిత్రపతానికి నివాళి అర్పించారు. పాఠశాల విద్యార్థులు కవులు, రచయిత్రుల వేషధారణలో కవుల పరిచయాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు భువన విజయం నాటకాన్ని ప్రదర్శించారు. ప్రముఖ తెలుగు కవులు ,తెలుగు ప్రముఖుల చిత్రపటాల ప్రదర్శన చేశారు. తెలుగు భాష పద్యాలు ,తెలుగు భాష సాహిత్యంలో అమోఘమైన కృషి చేసినటువంటి తెలుగు మహనీయుల చిత్రపటాలు ప్రదర్శనను విద్యార్థులు పాఠశాల లో ఏర్పాటు చేశారు. ప్రదర్శన ను పరిసర పాఠశాల ల విద్యార్థులు తిలకించారు. పాఠశాల విద్యార్థులు తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా వ్యాసరచన ,తెలుగులో మాట్లాడటం, కథను రాయటం ,చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విద్యార్థుల కు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సుభాషిణి మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ ,అపర్ణ ఉపాధ్యాయులు ఏ శ్రీనివాసరావు ,పి. మల్లికార్జున్ రెడ్డి ,బాపూజి రెడ్డి ,ఆదంబీ , రాహుల్ దేవదత్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## దమ్ము చక్రాలతో రోడ్లపైకి వస్తే చట్టరీత్యా చర్యలు



నగరం, మేజర్‌న్యూస్: వ్యవసాయ పనుల నిమిత్తం దమ్ము చక్రాల తో ట్రాక్టర్లు రోడ్డుపై ప్రయాణించటంతో రోడ్లు దెబ్బతింటున్నాయని, రోడ్డుపై ప్రయాణించే సమయాల్లో సాధారణ టైర్లతో మాత్రమే ప్రయాణించాలని జిల్లా ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్ టికె పరంధామరెడ్డి కోరారు. శుక్రవారం నగరం మండలంలోని పలు ప్రాంతాల్లో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు నిర్వహించి రెండు ట్రాక్టర్లకు అపరాధ రుసుం విధించినట్లు ఆయన చెప్పారు. వరినాట్లు సీజన్‌లో ట్రాక్టర్ యజమానులు ఇదే పొరపాటు చేస్తున్నారని, పొలం గట్ల వరకు సాధారణ టైర్లతో వెళ్ళి పొలంలోకి ప్రవేశించే సమయంలో దమ్ము చక్రాలు మార్చుకోవా లన్నారు. తప్పని పరిస్థితుల్లో తక్కువ దూరం ప్రయాణించే సమయంలో మాత్రమే సేఫ్టీ మెటల్ రింగ్ వినియోగించాలని, దమ్ము చక్రాలతో రోడ్లపైకి వస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయి పేట పంచాయతీ పరిధిలో గల మహాత్మ జ్యోతిలాల్ పూలే బలహీన వర్గాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నందు పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలు, జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ నారాయణ స్వామి ఈ వేడుకల గురించి వివరిస్తూ, తెలుగు భాషలో 56 అక్షరాలు, ఆరు లక్షల పదాలతో విలసిల్లుతూ, ప్రపంచ భాషల్లో కెల్లా తెలుగు భాష ఎంతో ఔన్నత్యం కలిగి ఉన్నది. అదేవిధంగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఇటీవల జరిగిన ఆటల పోటీల్లో ఈ హైస్కూలు విద్యార్థులు పలు క్రీడాల్లో బహుమతులు గెలుపొందారని అన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, అష్టదిగ్గజ కవి పోషకులు శ్రీ కృష్ణదేవరాయలు దేశ భాషలందు తెలుగు లెస్స అని గౌరవించారని అన్నారు. క్రీడలలో ఈ ప్రాంత విద్యార్థులు చాలా ముందంజలో ఉన్నారని అన్నారు. వెనుకబడిన ప్రాంతంలో గల ఈ ప్రభుత్వ గిరిజన పాఠశాల నందు పదో తరగతి చదువు విద్యార్థులకు స్కూల్ బెంచిలు ఏర్పాటు నిమిత్తము లక్ష రూపాయలు పట్టభద్రుల సంఘం ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమం లో వ్యాయామ ఉపాధ్యాయిని మౌనిక ,ఉప ప్రధానోపాధ్యా యులు, తెలుగు పండిట్ శ్రీనివాసరావు, సంఘం సహాయ కార్యదర్శి నాగాంజనేయులు, సభ్యులు శరత్ బాబు, తదితర ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



## కోళ్ల పెంపకంతో ఆర్థిక వనరులు లభ్యం

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: డ్వాక్రా మహిళలు కోళ్ల పెంపకం ద్వారా ఆర్థిక వనరులు పెంపొందించుకోవచ్చని ఏపీఎం శోభన్ బాబు తెలియజేశారు. శుక్రవారం మండల సమైక్య ద్వారా కోళ్ల పెంపకం యూనిట్లను పంపిణీ చేశారు. పెరిటి కోళ్ల పెంపకం ద్వారా డ్వాక్రా మహిళలు ఆదాయం పొందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అందులో భాగంగానే వేమూరు మండలంలో డ్వాక్రా మహిళలకు 60 కోళ్ల యూనిట్లను తొలివిడతగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఒక్కో యూనిట్ రూ 5000 లు వరకు ఉంటుందని అందులో పది కోళ్లు మరియు కోళ్లకు సంబంధించినటువంటి దాన,వ్యాక్సిన్ అందించడం జరుగుతుందన్నారు. యూనిట్ కోళ్లు పెంపకం ద్వారా ఆదాయం పెంచుకోవచ్చని సూచించారు. డ్వాక్రా మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ అనీఫ్, సిసిలు గోల్డ్ మేరీ,డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



## విధులలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

కొల్లూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడి కేంద్రాల నిర్వహణలో అలసత్వం వహించే అంగనవాడి కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకుంటామని అమృత ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిని లక్ష్మి దేవి అన్నారు. శుక్రవారం స్థానిక గౌడ్ పాలెం అంగన్వాడీ కేంద్రంలో కొల్లూరు సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తల సమావేశం జరిగింది. సూపర్వైజర్ రజని ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సిడిపిఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసిన పౌష్టికాహార పదార్థాలను సకాలంలో గర్భవతులకు బాలింతలకు పిల్లలకు అందించాలన్నారు. కేంద్రాలకు సంబంధించిన రికార్డులను ఆన్లైన్లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పిల్లల ఎత్తు బరువులను ప్రతి నెల నమోదు చేయాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఆకుకూరలు, దానిమ్మ, జామ పండ్ల తోటలను పెంచాలన్నారు. బాల్యవివాహాల నిర్మూలనపై కిశోర బాలికలకు, తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించి ప్రతి మహిళ సెల్ఫోన్లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేయాలి అన్నారు. సమావేశంలో సూపర్వైజర్ సిహెచ్ రంజని, అంగన్వాడి కార్యకర్తలు ఆదిలక్ష్మి, నగ రాజకుమారి, వనజ, రాజలక్ష్మి, అరుణ, అపర్ణ, మాలతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా అన్నారు. శుక్రవారం మండలంలోని మొగుళ్ళూరు, నాగిరెడ్డిపల్లి తదితర సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్ని రకాల సర్వేలను త్వరగా పూర్తిచేయాలని ప్రభుత్వం ప్రజల కోసం ఏ సంక్షేమ పథకం ప్రవేశపెట్టిన ప్రజలకు వివరించి సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా చూడాల్సిన బాధ్యత మీపై ఉంటుందని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సిబ్బంది సేవలు విస్తృతం చేయాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. రికార్డుల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని సిబ్బంది సమయ పాలన పాటించాలని సిబ్బంది ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే శాఖప రమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవవేడుకలను మరియు తెలుగు భాషా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి.శ్యామ్ ప్రసన్న తాంజలి, ఎస్.అనసూయ దేవి, వ్యాయామోపాధ్యాయులు పి.రామా నాయక్, హెచ్ . రామా నాయక్, తదితరులు క్రీడా జ్యోతి ప్రజ్వలన, క్రీడా ప్రతిజ్ఞ చేసి మేజర్ ధ్యాన్ చంద్‌వి చిత్రపటానికి, గిడుగు రామ్మూర్తిపంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రసంగించారు. హెచ్.ఎం పి.శ్యామ్ ప్రసన్న తాంజలి, ఎస్.అనసూయ దేవి, సీనియర్ ఉపాధ్యాయుడు వి.నాగ మూర్తి, స్టాఫ్ సెక్రటరీ షేక్.రహమత్, ఫిజికల్ డైరెక్టర్ -1 పి.రామా నాయక్, ఫిజికల్ డైరెక్టర్ -2 హెచ్. రామా నాయక్‌లు మాట్లాడుతూ విశ్వ విజేతగా నిలిచిన హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్, అత్యంత క్రీడా నైపుణ్యత కలిగి దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన "మెరుపు వీరుడు"అని కొనియాడారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు (విద్యార్థులకు) బహుమతులు ప్రధానం చేసి, ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు లు పి. శ్యాం ప్రసన్న తాంజలి, ఫిజికల్ డైరెక్టర్ పి.రామా నాయక్ , హెచ్.రామా నాయక్, సీనియర్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు జి. విజయ మాణిక్యం, వి. నాగ మూర్తి , ఎస్. అనసూయ దేవి, షేక్.రహమత్ , టి. వెంకట శివ, షేక్. అబ్దుల్ సలాం, డి. పోలయ్య , కె. కిరణ్ కుమార్ , కె. శిరీష రాణి, షేక్. మహబూబ్ బి, ఎం.కె.మహా దేవి, కె. ఆవులయ్య ,కె. ప్రసాద్ (ఆర్ట్), యం. అనిత(వర్క్ ఎడ్యుకేషన్), ఒకేషనల్ ట్రైనర్ సయ్యద్ నాయబ్ రసూల్(ఐ.టి), టి. నరేష్ (అగ్రికల్చర్), యన్. కార్తీక్ (ఎలక్ట్రానిక్), ఉపాధ్యాయేతర సిబ్బంది బి.సి.హెచ్.శ్రీరామ్,రామా సుబ్బారెడ్డి, డి. మధు, టి. సౌమ్య , జెడ్.సౌజన్య, ఎస్.యం.ఎస్. చైర్మన్ షేక్. ఖాదర్ వలీ, మొదలగు వారు పాల్గొన్నారు.



## సచివాలయం సిబ్బంది సమయపాలన పాటించాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని తూమాడు గ్రామంలో ఎంపీడీవో ఎంపీ రమణమూర్తి సచివాలయంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి గురించి అడిగి తెలుసుకున్నారు. కౌసారం వాహన మిత్ర బంగారు బాల్యం సర్వేలను పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి జాబినకు ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటించి గ్రామాల్లో ప్రజలకు నమ్మకం కలిగించే విధులు చేపట్టాలన్నారు. కానీ ఈ మండలంలో బయోమెట్రిక్ వేసి సిబ్బంది సచివాలయంలో ఉండకుండా బయట తిరుగుతున్నట్లు సమాచారంతోపాటు విమర్శలు కూడా వినిపిస్తున్నాయని ఈ సందర్భంగా ఎంపీడీవో తెలిపారు. పద్ధతులు మార్చుకోవాలి అన్నారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి జబీనతోపాటు ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ పాల్గొన్నారు.



## రైతులు తెల్ల, నల్ల పొగాకులను పండించరాదు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల లెవెల్ మానిటరింగ్ ప్రభుత్వం 740 నిబంధన ప్రకారం తెల్ల నల్ల పొగాకులు రైతులు నారు నర్సరీ పండించరాదని మండల మానిటరింగ్ కమిటీ నిర్ణయించింది. అయితే శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వీటిపై సమావేశం నిర్ణయించారు వీటికి చైర్మన్గా ఎమ్మార్వోను నియమించినట్లు మండల వ్యవసాయ శాఖ ఏవో ఐ.కాశీ విశ్వనాథ తెలిపారు. విరుద్ధంగా నారు నర్సరీ కానీ తెల్ల పొగాకు నల్ల పొగాకు పంటను పండించడాని ఈ విషయంపై గతం ఏడాది ఈ మండలంలో ఏ రైతువయితే సాగు చేసి ఉంటారో వాళ్ళకి కూడా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామాలలో విఆర్వోలు, మహిళా పోలీసులు, అగ్రికల్చర్ అధికారులను టీంలుగా విభజించి ఈ పంటను పండి ంచకుండా చర్యలు తీసుకోవాలని చైర్మన్ మురళి తెలిపారు. ఈ సమావే శంలో స్టేషన్ అధికారి బి.మహేంద్ర, మెడికల్ అధికారి శ్రీ కావ్య పాల్గొన్నారు.




## తెలుగు భాషా దినోత్సవం, క్రీడా దినోత్సవం

మార్టూరు, మేజర్‌న్యూస్:శ్రీ గిడుగు వెంకట రామమూర్తి 162వ పుట్టిన రోజు, తెలుగు బాషా దినోత్సవం, క్రీడా దినోత్సవం సందర్భంగా మార్టూరు లోని కొణిదెన రోడ్‌లో శ్రీ శ్రీనివాస హైస్కూల్ నందు 300 మంది విద్యార్థినీ విద్యార్థులతో కలసి రోటరీ మార్కెట్ క్లబ్ వారి ఆధ్వర్యంలో స్కూల్ ఆవరణలో గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చిన్నారులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ప్రాముఖ్యతను గుర్తి తెలియజేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు కోశాధికారి గోనుగుంట్ల రవికుమార్ అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, మాజీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు, రొటేరియన్ చల్లగుండ్ల శ్రీనివాసరావు, స్కూల్ హెడ్ మాస్టర్ పోట్రు సురేష్ పాల్గొన్నారు.

# వెలుగు అక్షరాంధ్ర శిక్షణ శిబిరం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల మహిళా సమాఖ్య అధ్వర్యంలో శుక్రవారం స్థానిక వెలుగు కార్యాల యంలో పొదుపు గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులకు అక్షర ఆంధ్ర శిక్షణ(ఉల్లాస్) కార్యక్రమం నిర్వహిం చారు. ఈసందర్భంగా వయోజనవిద్య సూపరవైజర్ రామనవెంకటేశ్వరరెడ్డి, ఏపియం యం. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామాలలో పొదుపు సంఘాలలో ఉన్న నిరక్షరాస్యులను గుర్తించి ప్రతి పదిమందికి ఒకవాలంటీరును నియమించి ప్రతిరోజూ సాయంత్రం ఐదు గంటల నుండి ఎనిమిది గంటల మధ్య రోజుకొక గంట అక్షరాభ్యాసం నేర్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అదేవిధంగా పొదుపు మహిళలు ఆర్థిక డిజిటల్ అక్షరాస్యత అదేవిధంగా సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలపై అవగాహన కల్పించి మహిళలను అన్నిరంగాల్లో రాణించేలా కృషిచేయాలని పొదుపు సంఘాలలో 1859మంది ఉపాధిపథకంలో 296మందిని గుర్తించాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించినట్లు సమన్వయంగా గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు,ఉపాధిసిబ్బంది, పొదుపు వాలంటీర్లు మహిళల్లో అక్షరాస్యతను బలోపేతం చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో అధికారులు వెంకటేశ్వరరెడ్డి,లక్ష్మీనారాయణ, వెలుగు సీసీలు నారాయణమ్మ,కాశయ్య, మస్తానురెడ్డి,గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవంను శుక్రవారం వేమూరు మండలం జంపని గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనముగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వేమూరు మండల విద్యాశాఖాధికారి-2 అంకారావు విచ్చేసారు.వ్యాయామ ఉపాధ్యాయులు రాంబాబు ను ఘనంగా సత్కరించారు.ఆటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె బదరి నారాయణ అధ్యక్ష వాహించారు. ఎస్ఎంసి చైర్మన్ విజయబాబు,ఉపాధ్యాయులు పార్థసారథి, సత్యనారాయణ,సత్యవతి,శాంతి శ్రీ,మధుమయి,అనిత, మెస్సిరాని,నాయక్,స్వాతి,దుర్గాదేవి, పాల్గొన్నారు.

# గిడుగు వేంకట రామమూర్తి జయంతి వేడుకలు




ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన బహుభాషావేత్త,చరిత్ర కారుడు,వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వేంకట రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని జాతీయ క్రీడా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలుగు అధ్యాపకు డు వై.సుధాకర బాబు మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు జీవిత విశేషాలను తెలిపి,వ్యావహారిక భాషా ఉద్యమం గురించి వివరించారు. భాషకు, వ్రాసే భాషకు మధ్య గల అంతరాలను తొలగించడానికి ఆయన చేసిన పోరాటాన్ని, భాషాసేవ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాప కేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## నిమజ్జనానికి తరలిన గణనాథులు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలో శుక్రవారం మూడో రోజు కావడంతో పూజలు అనంతరం జోరుగా వినాయక నిమజ్జనానికి గణనాథులు సముద్రానికి తరలారు. కొత్తపాలెం, పల్లెపాలెం వంటి పలు గ్రామాల్లోని గణనాథులు మోటుపల్లి, చిన్నగంజాం పెద్ద పల్లిపాలెం, పెదగంజాం సముద్ర తీరాలకు తరలిరావటంతో కిటకిటలాడాయి. నిమర్జనాలు సందర్భంగా గణపతి బప్పా మోరియా.. గణేశ్ మహ రాజ్‌కీ జై.. అంటూ అంటూ చిన్నారులు, పెద్దలు నినాదాలు చేస్తూ ఘనంగా నిమజ్జనోత్సవం నిర్వహించారు. మున్నంవారిపాలెం అట్ల వారి ముఠా,అంకమ్మ తల్లి యూత్, పెద్దలు, యువకులు ఆధ్వర్యంలో కొత్తపాలెం కాపులు గాలి పెద్ద పోలి రెడ్డి,బక్క రమణ రెడ్డి, బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, గాలి సుబ్బారెడ్డి దాతలు బక్క బాజీ రెడ్డి,బక్క విజయకృష్ణ రెడ్డి, బోగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాజు సీతా రామిరెడ్డి ఆధ్వర్యంలో గణనాథులను ఘనంగా నిమర్జనం నిర్వహించారు. నిమర్జనం మండల ఎస్సై ఎస్.రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్టబందోబస్తు ఏర్పాట్లు చేశారు.

# జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



చీరాల, మేజర్‌న్యూస్: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభలు సెప్టెంబర్ 13,14 తేదీలలో విజయనగరంలో జరగనున్నాయి.ఈ నేపథ్యంలో మహాసభల విజయవంతం కోసం నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం యుటీఎఫ్ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. జనవిజ్ఞాన వేదిక సభల గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించి పెద్ద ఎత్తున చైతన్యం కల్పిస్తున్నాం అన్నారు.విజ్ఞాన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం, మూఢనమ్మకాల నిర్మూలన వంటి అంశాలపై మహాసభల్లో చర్చలు జరుగుతాయన్నారు. ఈ సభలు విజయవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ నాయకులు సూరిబాబు, బిక్షాలు బాబు, పాలేటి సురేష్, కే.శ్రీను, అంకిరెడ్డి శీను, పిచ్చయ్య, జెవివి గుమ్మ శీను, కె.రామారావు, మాల్యాద్రి, జె.వివి హేమంత్ తదితరులు హాజరయ్యారు.

# బషీర్ బాగ్ విద్యుత్తు అమరవీరులకు వామపక్షాల నివాళులు

రేపల్లె, మేజర్‌న్యూస్: 2000సంలో బషీర్ బాగ్ విద్యుత్తు అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ భారాలపై మరో ఉద్యమాన్ని కొనసాగిస్తాం అని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. శుక్రవారం రేపల్లె తాలూకా సెంటర్లో అంబేద్కర్ విగ్రహం ముందు వామపక్ష పార్టీలు సిపిఎం,సిపిఐ (ఎంఎల్),సిపిఐ ఆధ్వర్యంలో బషీర్ బాగ్ విద్యుత్ పోరాటంలో పోలీస్ కాల్పుల్లో అమరులైన రామకృష్ణ,విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిలా చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యుత్ సంస్కరణలు ఉపసరించాలని, విద్యుత్ అమరవీరుల ఆశయాలను సాధిస్తామని, కార్పొరేట్ కంపెనీలకు వ్యతిరేకంగా పోరాడుతామని,విద్యుత్ భారాలలు,స్మార్ట్ మీటర్లకి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహిస్తామనిప్రతిజ్ఞ చేశారు. అనంతరం సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్, సిపిఐ (ఎంఎల్) నాయకులు ఎం.శోభారాణి,సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు.సింగరకొండ లు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్ల పగలగొట్టండి అని పిలిపించిన కూటమి ప్రభుత్వంలో నాయకులు పెద్ద ఎత్తున ప్రజల మీద భారాలు విద్యుత్ చార్జీలు పెంచడం ప్రజలను మోసం చేయటమేనని విమర్శించారు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్తు సంస్కరణలకు వ్యతిరేకంగా నాడు 2000సంలో ఆగస్టు 28న తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు జరిగిన పోరాటం జరిగి నిన్నటికి 25 సంరాలు గడించింది, ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంపు భారం చూస్తుంటే మరో విద్యుత్ పోరాటం ఇప్పుడు పెంచుతున్న విద్యుత్ చార్జీలు,స్మార్ట్ మీటర్లు వ్యతిరేకిస్తూ మరోసారి వామపక్షాల ఆధ్వర్యంలో పోరాటానికి ప్రజలు సిద్ధమవుతున్నారని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మోడీ, చంద్రబాబు ప్రభుత్వాలు విద్యుత్ చార్జీల బాదుడును తగ్గిస్తామని చెప్పి 14నెలల కాలంలో రూ.15485 కోట్లు భారాలు మోపి ప్రజలనుండి వసూలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నేతలు వై.కిషోర్,కె.ఆశీర్వాదం,కే.రమేష్, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎం.ఈశ్వరరావు,సుబ్బారావు,డివైఎఫ్ఐ యువజన సంఘం రేపల్లె ఏరియా కమిటీ అధ్యక్షులు సిహెచ్.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





## మాతృభాషా దినోత్సవ వేడుకలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలుకూరు పాడు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాతృభాషా దినోత్సవం వేడుకలు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.అనురాధ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలో జూనియర్ సహాయకులుగా పనిచేస్తున్నటువంటి జిల్లెల్ల వరప్రసాద్‌కు ఘనంగా సత్కరించారు. తెలుగు భాషకు వినలేని సేవలు చేస్తున్నారని అనేక రచనలు కవితలు పాటలు రచిస్తూ తెలుగుజాతి ఔన్నత్యాన్ని పెంపొందించుటకు ఈ చిరు సత్కారం అని ప్రధానోపాధ్యాయురాలు డి.అనురాధ పేర్కొన్నారు. విద్యార్థులకు వ్యాసరచన వ్యక్తిత్వం పోటీలు నిర్వహించి బహుమతులు కూడా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.అనురాధ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది అన్నారు.



## పెట్రోల్ బంకులు, రేషన్ షాపులను తహసీల్దార్ తనిఖీ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సాదువారిపాలెం పాలేటిపాడు తూమాడు గ్రామాల్లో ఉన్న రేషన్ షాపులను శుక్రవారం తాసిల్దార్ మురళి ఆకస్మికంగా రేషన్ షాపులను తనిఖీ చేశారు. తొలుత సెప్టెంబర్ నెలలకు సంబంధించి రేషన్ షాపుల్లో రేషన్ బియ్యం స్టార్ట్ వివరాలను రేషన్ డీలర్ వద్ద నుంచి వివరాలు సేకరించారు. అదే మాదిరిగా చిలుకూరుపాడు గ్రామంలో ఉన్న పెట్రోల్ బంకులు కూడా తనిఖీ చేశారు. కల్తీ పెట్రోల్ అమ్మకాలు చేపడితే షాపును సీజ్ చేస్తామంటూ ఎంఆర్ఓ నిర్వహించారు. అదేవిధంగా వాటర్ పాయింట్ని కూడా తనిఖీ చేశారు. ఐఎస్‌సి మార్కులు లేకుండా ఎవరైనా వాటర్ పాయింట్లు నిర్వహించిన చర్యలు కఠినంగా ఉంటాయని నిర్వాహకులకు హెచ్చరించారు. వీరి వెంట ఆర్ఐ ప్రసన్నలక్ష్మి వీఆర్వో చైతన్య పాల్గొన్నారు.

## అందుబాటులో యూరియా : సుబ్రహ్మణ్యేశ్వరరావు



బాపట్ల మేజర్ న్యూస్: జిల్లాలో ఖరీఫ్ 2025 పంట కాలమునకు గాను వివిధ పంటల సాగు విస్తీర్ణము 71,000 హెక్టార్లు సాగు చేయుచున్నారు. జిల్లాలో ప్రధాన పంటలైన వరి మరియు మొక్కజొన్న ఖరీఫ్ పంట సాగుకుఅవసరమైన యూరియా, డి ఏ పి నిల్వలు రైతులకు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి ఎం సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ కమిషనర్, గుంటూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యూరియాను అక్రమంగా నిల్వ ఉంచిన వారిపై కఠిన చర్యలు తీసుకొనుటకు ఆదేశములు ఇవ్వడం జరిగినది. జిల్లాలోని రైతులు యూరియాను అవసరం మేరకే కొనుగోలు చేయాలని ఇందుములగా కోరడమైనది, అలాగే డీలర్లు యూరియా ని రైతాంగానికి రూ266.50/- కు అమ్మాలి, అధిక ధరలకు యూరియా అమ్మినచో సంబంధిత వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేయవచ్చును, అలా అమ్మిన డీలర్లపై క్రిమినల్ చర్యలు చేపట్టడం జరుగుతుంది. జిల్లాలో యూరియా అమ్మకాలపై నిరంతర నిఘా కొరకు తహశీల్దార్, సబ్ ఇన్స్పెక్టర్, వ్యవసాయ అధికారి తో కూడిన మండలస్థాయి నిఘా బృందం ఏర్పాటు చేయడం జరిగినది. జిల్లాలో యూరియా, లభ్యత, అమ్మకము, రవాణాపై, రహస్య నిల్వలు లేదా ఇతర వివరాలకై జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సెల్ నెంబరు 8247040131 నకు రైతులు ఫిర్యాదు చేయవచ్చును అని తెలిపారు.



## నిరుపేద కుటుంబానికి సాయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం పాతూరు ఒక నిరు పేద కుటుంబం కు 10 కేజీలు బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ అధినేత ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సుభాని,షేక్ ఇబ్రహీం,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పఠాన్ కరిముల్లా,రియాజ్ బేగ్,షేక్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## ఉప ప్రణాళిక నిధులు గిరిజనుల అభివృద్ధికి వినియోగించాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: దళిత గిరిజన నాయకులు ఎస్సీ ఎస్టీల కోసం రూపొందించబడిన ప్రత్యేక చట్టాల పై అవగాహన పెంపొందించుకుని ఆయా వర్గాలకు అండగా నిలబడాలని బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లాడి దేవ కుమార్ విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ వాచ్ జిల్లా కన్వీనర్ వీ భగవాన్ దాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రక్షణ, అభివృద్ధి కోసం రూపొందించబడిన అత్యాచా రాల నిరోధక చట్టం, సబ్ ప్లాన్ చట్టాలు సమర్ధవంతంగా అమలు జరిగే విధంగా పర్యవేక్షించాలని అన్నారు. సబ్ ప్లాన్ ద్వారా నిధులు పొంది వివిధ ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న పథకాలను అర్హులు అందుకునే విధంగా ప్రజలను చైతన్యం చేయాలని ముఖ్యంగా కేటాయించిన నిధులు 100శాతం ఖర్చు చేసే విధంగా క్షేత్ర స్థాయిలో పని చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ రూపొందించిన ఎస్.ఓ.పినీ క్షుణ్ణంగా అర్థం చేసుకొని దళిత గిరిజనుల సంఘాల నాయకులు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు యాతం మోజేష్ రాజు, న్యాయవాది దగ్గుమల్ల కిరణ్ కుమార్, డిబిఆర్సి స్టేట్ మహిళా కోఆర్డినేటర్ హేమలత, ఏరియా కోఆర్డినేటర్ శ్రీలత, వివిధ ప్రజా సంఘాల నాయకులు దేవరకొండ రాము,గుదే రాజారావు, కంచర్ల చిట్టిబాబు, కొలా శరత్,కాగీతా కోటేశ్వరరావు, నరసింహులు, పి ప్రసాద్, టి శంకర్ ప్రసాద్, ఏం ప్రభాకర్ రావు కిషోర్,తదితరులు పాల్గొన్నారు.



## కంపెనీల్లో ఉద్యోగాలు పొందిన విద్యార్థులు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు కందుకూరు టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఆం ధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన మెగా జాబ్ మేళా నందు12 ప్రముఖ కంపె నీల్లో జరిగిన జాబ్ మేళాలో ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి 14 మంది పోర్టు మేనేజ్మెంట్ సర్వీస్, చెన్నై కంపెనీ నందు ఉద్యోగాలు పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాప కేతర సిబ్బంది అభినందించారు.



## ఎరువులు ఎక్కువ ధరలకు అమ్మితే చర్యలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఎరువులు ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కువ రేట్లు విక్రయించినట్లయితే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఏ.తిరుమలరావు తెలిపారు. మండలంలోని పసుపుపల్లి గ్రామంలో శ్రీ సాయి శ్రీనివాస ట్రేడర్స్ అదేవిధంగా వ్యవసాయ సొసైటీని ముండ్లమూరు మండల ఎన్ఫోర్స్మెంట్ టీం తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో తాసిల్దార్ లక్ష్మీనారాయణ, మండల వ్యవసాయ అధికారి తిరుమల రావు పాల్గొన్నారు.ఎరువులు డీలర్లు మీ దగ్గర ఉన్న ఎరువులు వివరాలు స్టాక్ రిజిస్టర్ లో ఎంటర్ చేయాలి .అదేవిధంగా రైతులకు ఎప్పటికప్పుడు బిల్లులు ఇవ్వాలి. అదేవిధంగా ఈ పాస్ యంత్రంలో ఉన్న స్టాకు భౌతికంగా ఉన్న స్టాకు సమానంగా ఉండేలా చూసుకో వాలి. ప్రతి ఒక్కరూ స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్స్ అప్డేట్లో ఉంచుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా ఎరువులు యం. ఆర్. పి కన్నా ఎక్కువ ధరలకు అమ్మినట్లయితే అట్లు డీలర్ల పై ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం తగు చర్యలు తీసుకోబడును అన్నారు.మండలంలో ఎరువులు కొరత సృష్టితే అటువంటి డీలర్ల పై చర్యలు తీసుకోబడునని అధికారులు తెలిపారు.

## కెవిఎన్ఎల్ ప్లస్ కళాశాలలో క్రీడా దినోత్సవ వేడుకలు

సిఎస్.పురం, మేజర్‌న్యూస్: హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయక్రీడా దినోత్సవ వేడుకలు శుక్రవారం మండలకేంద్రమైన సి.ఎస్.పురం కెజిబివి అదేవిధంగా శీలంవారిపల్లె కె.వి.నరసయ్యలక్ష్మమ్మ జిల్లాప రిషత్ ప్లస్ కళాశాలలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో మానసిక ప్రశాంతత శారీరక ఆరోగ్యవంతం పెంపొందించడానికి ఉపయోగప డుతున్నట్లు క్రీడల్లో రాణించేలా ప్రతివిద్యార్థి కష్టపడాలని ఫిట్ ఇండియా మిషన్ కార్యక్రమం మూడురోజుల పాటు నిర్వహించనున్నట్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు జె.ప్రసాదరావు, ఆర్.కొండారెడ్డి, సీఆర్పీ సతీష్, కెజిబివి, హైస్కూలు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## మట్టి వినాయకునికి పూజలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం పంచాయతీ అగ్రహారంలోని బునీలా సమేత జనార్ధన స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన ఆరడుగుల మట్టి విగ్రహానికి బాపట్ల శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ అధ్యక్షుడు శివాజీ రాజు దంపతులు గణేశునికి పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భక్తులు ,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## నిరక్షరాశులని అక్షరాస్యత వైపు చేయటమే ఉల్లాస్ అక్షరాంధ్ర ఉద్దేశ్యం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్:మండల కేంద్రంలోని మహిళా సమైక్య కార్యాలయం నందు ఏపిఎం కె.విజయలక్ష్మి అధ్యక్షతన ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. వివోఏలు, వాలంటీర్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లు మండల స్థాయి ఒకరోజు శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈ శిక్షణ ను ఉద్దేశించి వయోజన విద్య డివిజనల్ సూపర్వైజర్ టి పోతురాజు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో బడి మానేసిన వారికి వయస్సు 15- 59 సంవత్సరాలు లోపు ఉన్న స్త్రీ ,పురుషులకు ఉపయోగపడే కార్యక్రమం అని ఆయన తెలియజేశారు. ఏపీఎం విజయ్ కుమారి మాట్లాడుతూ మండలంలో 2981 మందిని అక్షరాసులుగా చేసే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నాగరాజు, వెలుగు సిబ్బంది, సీసీలు, వివోఏలు ,వాలంటీర్లు, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎన్‌లో తెలుగు భాషా దినోత్సవం



ఒంగోలు, మేజర్‌న్యూస్: మంగమూరు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం తెలుగు బాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ వై. సత్యన్నారాయణరెడ్డి ఆయన చిత్ర పటానికి పూల వేసి ఘన నివాళి అర్పించి మాట్లాడారు. తెలుగు పరిరక్షణకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. మాతృ భాష సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి జే. రాజేంద్రబాబు, పి. నీలిమ, పి. రత్న, పి. రవితేజ, ఎస్‌కె నిరోషా, వైస్ ప్రిన్సిపల్ టి. శేఖర్‌రెడ్డి, అధ్యాపకులు వై. పూర్ణ చంద్రరావు, ఆర్. జోసఫ్, శ్యామల, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రామచంద్రాపురంలో నిమజ్జనాలు





దర్శిమేజర్, న్యూస్‌న్యూస్: మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో బీసీ కాలనీలో వినాయకుని నిమజ్జాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామంలోని పుర వీధులలో స్వామి వారిని ఊరేగింపుగా తీసుకురాగా భక్తులు పూజలు నిర్వహించారు. మహిళలు టిడిపి ఖండవలను మెడలో వేసు కొని ఉత్సాహంగా నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దరిశి ఎస్ఐ మురళి పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కార్యక్రమం జరుపుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా సబ్ ఇన్స్పెక్టర్‌ని మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: 30వ తేది శనివారం రాజుపాలెం లక్ష్మీపురం లో 33 కేవీ లైన్ మైంటెనెన్స్ వర్క్ జరుగును. కావున ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00గంటల వరకు ఆర్‌ఎల్.పురం సబ్ స్టేషన్ పరిదిలోని ఇండస్ట్రీయల్‌కు అనగా రామతీర్థం ఆర్‌ఎల్.పురం పరిశ్రమలకు విద్యుత్ అంతరాయం కలుగును. ఆర్‌ఎల్.పురం, రామతీర్థం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగును.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని, విద్యుత్ శాఖ చీమకుర్తి,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్. మోహన రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## పెట్రోల్ బంకులు, రేషన్ షాపులు, గ్యాస్ గోడౌనులో తనిఖీ చేసిన తహసీల్దార్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు సంతనూతలపాడు మండలంలో శుక్రవారం తాహసిల్దార్ ఎస్ఎల్ నారాయణరెడ్డి తదితరులు మండలంలోని పెట్రోల్ బంకులు, గ్యాస్ గూడెం, రేషన్‌షాపులను తనిఖీ చేశారు. మండలంలోని మైనంపాడు తదితర గ్రామాల్లో రేషన్ షాపులను, రైస్ మిల్లును తాహ సిల్దార్ నారాయణరెడ్డి ఈ సందర్భంగా తనిఖీ చేసారు. సంతనూతలపాడులోని అయ్యప్ప ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ కేంద్రాన్ని, గూడెంను గంగవరం, సంతనూతలపాడులలో పెట్రోల్ బంకులను తహసిల్దార్ నారాయణరెడ్డి తనిఖీ చేశారు. గ్యాస్‌కు సంబంధించి ప్రభుత్వ ధర కన్నా అధికంగా రవాణాచార్జీలు వసూలు చేస్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని స్థానిక అయ్యప్ప గ్యాస్ ఏజెన్సీ వారిని తాహ సిల్దార్ నారాయణ రెడ్డి హెచ్చరించారు. మున్ముందు ఇటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకోనున్నట్టు తాహసిల్దార్ నారాయణరెడ్డి గ్యాస్ ఏజెన్సీ వారిని హెచ్చరించారు. అదేవిధంగా రేషన్‌కు సంబంధించి కార్డుదారులు రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా, ఏ రేషన్ షాపులో నైనా రేషన్‌ను పొందవచ్చునని, ఫలానా రేషన్ షాప్‌లోనే రేషన్ తీసుకోవాలని ఎటువంటి నిబంధనలు లేవని తాహసిల్దార్ నారాయణరెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్య విద్యా నికేతన్ ప్రాంగణంలో గిడుగు వెంకట రామమూర్తి జయంతి సంస్మరణ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు బ్రహ్మానందరెడ్డి, పాఠశాలడైరెక్టర్ పద్మావతి, పాఠశాల అభివృద్ధికి అవసరమైన తన విలువైన సలహాలు, సూచనలు అందిస్తున్న విశ్రాంత శాస్త్రవేత్త డా.గాజుల శ్యాంసుందర్ గిడుగు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మొదటగా గాజుల శ్యాంసుందర్ మాట్లాడుతూ బాషా అనేది అమ్మవడి లేర్చుకొనే విలువైన సంపద అని, మాతృ భాష చక్కగా నేర్చుకోవడం వల్ల ఇతరభాషలు ఎన్ని ఐనా అనర్గళంగా నేర్చుకోవచ్చు అని తెలియచేశారు. పాఠశాలలోనీ తెలుగు ఉపాధ్యాయులు గ్రాంధిక భాషలో కఠినంగా ఉన్న తెలుగు వచనాన్ని వ్యవహారిక భాషలోకి తీసుకొని వచ్చి భాషలోని అందాన్ని, వెసలుబాటును లోకానికి అందజేసిన గిడుగు వెంకట రామమూర్తి ఆదర్శ ప్రాయుడన్నారు. తెలుగు భాషకు ఆయన చేసిన సేవలు అజరారామమని కొనియాడారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు చేసిన నాటికలు నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి.

## మాతృభాషా దినోత్సవ వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ప్లస్ కళాశాల అదేవిధంగా సిఎస్ పురం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో మాతృభాషా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఇఓలు జె.ప్రసాదరావు, ఆర్.కొండారెడ్డి మాట్లాడుతూ ప్రాథమికస్థాయి విద్య అభ్యసన మాతృభాషలో సులభతరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా తెలుగుభాషా ఔన్నత్యాన్ని సమాజానికి ఉపయో గపడేలా గిడుగు రామ్మూర్తి సేవలు గొప్పవని ప్రతిఒక్కరు మాతృభాషను గౌరవించడం భాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు ప్రసాదరావు, కొండారెడ్డి, కేజిబివి ప్రిన్సిపాల్ షేక్ రేష్మా, ప్రధానోపాధ్యాయుడు బి.ప్రసాద్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరుని పూజల్లో డిఎస్పీ సాయిఈశ్వర్ యస్వంత్



కనిగిరి, మేజర్‌న్యూస్ : పట్టణంలోని సాయినగర్‌లో ఏర్పాటుచేసిన గణేశుని మండపాన్ని కనిగిరి డిఎస్పీ పి. సాయి ఈశ్వర్ యస్వంత్ కుటుంబ సమేతంగా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుని అనుగ్రహంతో ప్రజలందరికీ శుభం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం వేదపండితులు వినుపాముల రామకృష్ణశర్మ డిఎస్పీని ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి బ్రాహ్మణ కల్యాణ మండపం చైర్మన్ ధూళిపాళ్ళ వీరబద్రయ్య, బ్రాహ్మణ రాష్ట్ర సెక్రటరీ సంగరాజుసాయి మనోజ్, బ్రాహ్మణ సీనియర్ నాయకులు ఆగస్యరాజు హనుమంతరావు, ధూళిపాళ్ళ వివేకానంద శర్మ ,వెలుగొండ బ్రాహ్మణ అన్నదాన సెక్రటరీ చక్కిళం మురళి కృష్ణ, హెల్త్ డిపార్ట్మెంట్ మతుకుమల్లి భాస్కర్,పవని మురళీధర్ రావు, సురబి సురేష్, కృష్ణమూర్తి, వినుపాముల శివ, గణపవరపు రవి, కోనూరి ప్రసాద్, గట్టుపల్లి రాము, పాజర్ల రవి, పునుగోటి ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి హరికృష్ణ వర్ధంతి



దర్శి, మేజర్‌న్యూస్:ఎన్టీఆర్ తనయుడు రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ నందమూరి హరికృష్ణకు దరిశి బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. దర్శి నందమూరి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో హరికృష్ణ ఏడవ వర్ధంతిని స్థానిక బీసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హరికృష్ణ సేవలను అభిమానులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దరిశి నందమూరి అభిమానుల సంఘం అధ్యక్షులు ధరణికోట పిచ్చియ్య షేక్ మునీర్ భాష అడపాల భూపతి నాయుడు ఎస్‌డి మొయిన్, ధరణికోట రామయోగి ఆచంట శివ నూకల హరికృష్ణ సిహెచ్ ఏసురత్నం, కారుమంచి బాల ఖాసీం, కోడూరు వెంకటనారాయణ, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## గణనాధుని ఊరేగింపు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్ : మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి మహోత్సవాలను వైభవంగా చేశారు. ఉత్సవ కమిటీ వారు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా భక్తులంతా భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను వైభవంగా చేశారు. ఈ క్రమంలోనే గణపవరం నక్కల వారి వీధిలో స్వామి ఉత్సవాలను ఘనంగా చేశారు మూడో రోజున నిమజ్జన కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించారు తొమ్మిది రోజులు గణపతి నవరాత్రులు చేసేందుకు వర్షాకాలం కావడంతో భక్తులు పలు రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు ఈ కారణంగా మూడో రోజు న గణపతి మహారాజును మేళతాళాలతో వైభవంగా ట్రాక్టర్లతో ఊరేగింపు చేసి నిమజ్జన కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ నక్కల రోశయ్య నిర్వహించారు.

## ఏవోగా జాఫర్ అలీబేగ్‌కు పదోన్నతి



పెద్దారవీడు, మేజర్‌న్యూస్ : మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న మీర్జా జాఫర్ అలీబేగ్‌కు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో)గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ నుండి జాఫర్ అలీబేగ్ పదోన్నతి పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా గెజిటెడ్ హోదా పదోన్నతి పొందిన జాఫర్ అలీబేగ్‌కు పలువురు అధికారులు అభినందనలు తెలిపారు.



## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టీ.వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఈరోజు కొర్రప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం.విజయ్ కుమార్, డాక్టర్ టీ.లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో దోర్నాల మండలంలోని కొర్రపోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పెద్దమంతనాల గిరిజన ఆశ్రమం పాఠశాల నందు పెద్ద మంతనాల గూడెం గిరిజన ప్రజలకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.విజయకుమార్ జ్వరాలు, దగ్గు,జలుబులతో బాధపడుతున్న గిరిజన ప్రజలను, గిరిజన చిన్న పిల్లలకి వైద్య సేవలు అందించి అడవి ప్రాంతములో ప్రజలు సీజనల్ వ్యాధులుపై తీసుకోవలసిన తగు జాగ్రత్తలు తెలియజేశారు. వర్షాలు అధికంగా ఉండటం వలన అతిసారా, టైఫాయిడ్, కామెర్ల వంటి వ్యాధులు ప్రబల అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తీసుకోవాలని తెలియజేశారు. డాక్టర్ టీ.లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ కొర్రప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అన్ని గ్రామాలు, గిరిజన గూడెంలలో సీజనల్ వ్యాధుల, డెంగ్యూ,మలేరియా వ్యాధులపై అవగాహన కల్పించి అలాగే వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. వర్షాలు అధికంగా ఉండడం వలన వాగులు కలుషిత నీరు ఎక్కువగా ఉండటం వలన అతిసారా వ్యాధి ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నదని తెలియజేశారు. గ్రామాలలో గిరిజన గూడెంలలో ఎవరికైనా ఏమైనా ఆరోగ్య సమస్యలు డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు, సీజన్ల వ్యాధులు ఉంటే వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేసి వైద్య సహాయం పొందగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజేష్, 108 ఈ.ఎం.టి జనార్ధన్, ఏఎన్ఎం ముగెమ్మ, ఆశ కార్యకర్త వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన జరుగుమల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.సుధాకర్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ వేడుకలకు రిటైర్డ్ ఉపాధ్యాయులు రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు విద్యుత్ తో పాటు క్రీడాలో కూడా తన నైపుణ్యాన్ని వెలిగి తీసేందుకే క్రీడల ఉత్సాహం పెరుగుతుందని మరోసారి గుర్తు చేశారు. అయితే క్రీడలకు ఉత్సాహంతో వారికి శిక్షణ పిటి చాలా అవసరం అన్నారు. క్రీడల్లో చాలామంది రాష్ట్రస్థాయిలో కూడా అవార్డులు సాధించిన ఘనత కూడా ఉందని మరోసారి గుర్తు చేశారు. సందర్భంగా ఏర్పాటుచేసిన పోటీల్లో క్రీడలకు బహుమతులు కూడా అందజేయడం జరిగిందని పీఈటి ఉపాధ్యాయుడు ఎన్ టి ప్రసాద్ తెలిపారు.

## ఘనంగా గణనాథుని పూజలు



పామూరు, మేజర్‌న్యూస్: వినాయక చవితి సందడి పామూరులో ఉత్సాహంగా కనిపించింది. పట్టణంలోని కందుకూరు రోడ్డులోని శుద్ధ జల కేంద్రం సమీపము వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు, సిఐ భీమా నాయక్, ఎస్సై కిషోర్ బాబు, టిడిపి నాయకుడు ప్రముఖ రియల్ ఎస్టేట్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయిళ్ల నారాయణరెడ్డి విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు. భగత్‌సింగ్ వీధిలో జరిగిన అన్నదాన మహోత్సవం విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా బోయిళ్ల నారాయణరెడ్డి భారీ విరాళం అందించారు. ఈ వేడుకల్లో డాక్టర్ గద్దె ఏడుకొండలు, డోలా శేషాద్రి, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, తోట రవికుమార్, గుత్తి మహేష్, కొండా నరసింహులు, వరికూటి హనుమంతు, నీరుకట్టు నాయబ్ రసూల్, పుప్పాల రామ్మూర్తి,ఓగూరు ఏడుకొండలు, పసుపులేటి నారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి కాటూరి వర్ధంతి వేడుకలు

### పూలమాలలు వేసి నివాళులర్పించిన టిడిపి శ్రేణులు



పొదిలి, మేజర్‌న్యూస్: స్వర్గీయ మాజీ మంత్రి కాటూరి నారాయణస్వామి 15వ వర్ధంతి వేడుకలు శుక్రవారం మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు, మాజీ సర్పంచ్ కాటూరి చినబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక చిన్న బస్టాండ్ సెంటర్లోని మాజీ మంత్రి కాటూరి నారాయణస్వామి విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నగర పంచాయతీ పరిధిలోని కాటూరి వారి పాలెం గ్రామంలోని స్వర్గీయ కాటూరి నారాయణస్వామినారాయణస్వామి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సయ్యద్ ఇమాంసా, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరి కుంట్ల అనిల్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, మండల అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి,పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్ ,శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకట రామయ్య, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాదాలవారిపాలెం, ఉప్పల పాడు సొసైటీ అధ్యక్షులు ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఉలవా గోపి,మాజీ వార్డు సభ్యులు షాహిద్, జ్యోతి మల్లికార్జున, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ తానికొండ వెంకట్రావు, మండల యువ నాయకులు మావిళ్ళ పల్లి వెంకటేశ్వర్లు, కల్లూరు సోమయ్య,ముల్లా బుచ్చి బాబు, టెంట్‌హౌస్ రాము, షేక్ అల్లా బకాష్,సరైనోడు, కాటూరి వెంకటేశ్వర్లు, నారాయణస్వామి మనువళ్లు వరుణ్ నారాయణ్, డాక్టర్ జగదీష్ నారాయణ్, కాటూరి అభిమానులు, తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యాలూరివరిపల్లె గణేష్ లడ్డు రూ.30,00,116లు

### లడ్డు దక్కించుకున్న పాలగుళ్ల మోహనరెడ్డి కవిత దంపతులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యాలూరివారిపల్లె గ్రామంలో శ్రీలక్ష్మిగణపతి దేవస్థానం ఆవరణలో ప్రతిష్ఠించిన మహాగణపతి నిమజ్జన మహోత్సవం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన మహాగణపతి లడ్డు వేలంపాటలో గ్రామానికి చెందిన మండల ప్రముఖ నాయకులు పాలగుళ్ల మోహన రెడ్డి కవిత దంపతులు 30,00,116 రూపాయలకు దక్కించుకున్నారు. ఈసందర్భంగా గణేష్ ఉత్సవకమిటీ ప్రతినిధులు, గ్రామపెద్దలు లడ్డు దక్కించుకున్న పాలగుళ్ల మోహనరెడ్డి కవిత దంపతులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం దేవస్థానం నుండి మోహనరెడ్డి కవిత దంపతులు లడ్డును ఎత్తుకుని మేళతాళాలు గ్రామస్థుల ఆనందోత్సాహాల మధ్య ఊరేగింపుగా ఇంటికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మోహనరెడ్డి కవిత దంపతులను పలువురు అభినందించారు. అనంతరం వైభవంగా జరిగిన గణేష్ నిమజ్జన మహోత్సవం కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు, గ్రామపెద్దలు,గ్రామస్థులు భారీగా పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యుత్ స్తంభాల భయం

### – భద్రతా చర్యలు కోరుతున్న తల్లిదండ్రులు –



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వగ్గంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యుత్ స్తంభాలు, తీగలు పాఠశాల ప్రాంగణంలో ఉండటంతో విద్యార్థులు ఆటలాడుకునే సమయంలో ప్రమాదావకాశం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం రాగానే తీగలు తడిసి ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని కోరుతున్నారు. పిల్లలు నిర్భయంగా ఆడుకోవాలంటే పాఠశాల పరిసరాల్లో నుంచి స్తంభాలను తరలించాలని పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఎరువుల దుకాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆకస్మిక తనిఖీ



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని ఎరువుల దుకాణాలపై ఎన్ఫోర్స్మెంట్ టీం అధికారులు తాసిల్దార్ డి.భాగ్యలక్ష్మి, వ్యవసాయ అధికారి రాజశ్రీ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి నెల ప్రజా పంపిణీ, రైతులకు పంపిణీ జరుగుతున్న సంబంధించిన షాపులపై తనిఖీలు నిర్వహించి సక్రమంగా పంపిణీ జరిగేలా చూడడమే లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ తనిఖీలో భాగంగా కొమరోలు లోని శ్రీ వాసవి వెంకట సాయి బాబా ట్రేడర్స్, వెంకట నాగ వాసవి ట్రేడర్స్, రైతు మిత్ర స్టోర్స్ దుకాణాలు మరియు గోడౌన్ లను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్, ఇన్వాయిస్లు, ఐఎఫ్ఎంఎస్ స్టాక్ మొదలైనవి తనిఖీ చేసి, యూరియ అవసరం ఉన్న రైతులకు మాత్రమే ఇవ్వవలెనని, పొలాన్ని మరియు వేసిన పంటను బట్టి యూరియ ఇవ్వవలెనని, మన జిల్లాకి కేటాయించిన ఎరువులు ఇక్కడ రైతులకు మాత్రమే విక్రయించాలని సూచించారు. ఎవరూ కూడా ఎంఆర్‌పి ధరలకు మించి అమ్మిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్టాక్ ఉంచుకొని లేవని రైతులను వెనక్కి పంపకూడదని తెలిపారు.

## తెలుగు భాష అమృతం వంటిది : హెచ్‌ఎం అనిత



పంగులూరు, మేజర్‌న్యూస్: దేశభాషలందు తెలుగు భాష లెస్స అని, తెలుగు బాష అమృతం వంటిదని పాఠశాల హెచ్‌ఎం ఐ అనిత అన్నారు. మండలంలోని కొండ మంజులూరు ఎస్సార్ జె ఆర్ వై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమ్మడిశెట్టి అనిత మాట్లాడుతూ క్రీడలు ద్వారా శారీరక దారుఢ్యం తో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని అన్నారు. తెలుగు ఉపాధ్యాయులు అక్కారావు, నరసింహారావు, పిడి హనుమయ్య తెలుగు భాష గొప్పతనాన్ని గురించి, గిడుగు రామమూర్తి పంతులు గారు వ్యావహారిక భాషకు చేసిన సేవల గురించి , ధ్యాన్ చంద్ గారి గొప్పతనం గురించి, శారీరకంగా దృఢంగా ఉండడానికి క్రీడల ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని అందరు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

## ఘనంగా గణనాథుని అన్నదానం



పామూరు, మేజర్ న్యూస్ : వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని నేతాజీ నగర్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీఐ ఎం.భీమానాయక్, తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు హాజరై భక్తి పూర్వకంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలో నేతాజీ నగర్ కమిటీ సభ్యులు ఆరెకొండ ప్రసాద్, మహేష్, మాలకొండయ్య, రమేష్, నాగేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, గురుస్వామి, వెంకటేశ్వర్లు, లక్ష్మణరావు, శీను, నారాయణ, రామక్రిష్ణ, క్రిష్ణమోహన్,చలం, బాబురావు, వెంకటకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ ఆకస్మిక తనిఖీలు





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాలలోప్రజలకు అత్యవసరంగా అవసరమయ్యే నిత్యావసర వస్తువుల సరఫరాలో నాణ్యత, పారదర్శకత ఉండాలన్న దృక్పథంతో దోర్నాల తహశీల్దార్ సిహెచ్ అశోక్ కుమార్ రెడ్డి, ఎన్ఫోర్స్‌మెంట్ డిటి చంద్రశేఖర్, వివిధ ముఖ్యమైన సేవా కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆయన పెట్రోల్ బంకులు, భారత్.గ్యాస్ గోడౌన్లు, రేషన్ షాపులు వంటి ప్రజలకు నిత్యం అవసరమయ్యే ప్రాథమిక సేవల సంస్థలను తనిఖీ చేశారు. ఆయా కేంద్రాలకు వెళ్లి అక్కడి నిర్వహణ, రికార్డుల ప్రామాణికత, కొలతల సరితూగుదల, ధరల నియంత్రణ, భద్రత ప్రమాణాలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ తనిఖీల సమయంలో సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ విధానాల ప్రకారం ప్రజలకు మంచి సేవలే లక్ష్యంగా ఉండాలని, ఎటువంటి అక్రమాలకు చోటు ఉండకూడదని తహశీల్దార్ స్పష్టం చేశారు. ముఖ్యంగా రేషన్ షాపుల్లో బియ్యం తూకాల్లో తేడాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. గ్యాస్ గోడౌన్లలో భద్రతా ప్రమాణాలు పాటించాలన్న విషయాన్ని ఆయన సిబ్బందికి గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల అవసరాలు తీర్చేందుకు నిజాయితీగా పని చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం ఎన్నో చర్యలు తీసుకుంటుందని చెప్పారు. వాటి అమలు పరిస్థితులపై నిరంతరంగా నిఘా పెట్టినట్లు వివరించారు. ఇదే దృష్టితో ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నామన్నారు. ఎక్కడైనా లోపాలు ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన సేవలే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ తనిఖీల్లో ఆయనతో పాటు ఎన్ఫోర్స్‌మెంట్ డిటి చంద్రశేఖర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా క్రీడా, తెలుగు భాషా దినోత్సవం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: తెలుగు భాష అమ్మవంటిదని, అలాంటి భాషను మరువకూడదని మండల ఏమ్ఇఓ 2 కోటేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని కడవకుదురు జెడ్పి హైస్కూలు నందు ప్రధానోపాధ్యాయులు కె.రామారావు అధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అలాగే క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యానచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఇ సందర్భంగా స్కూల్ నందు మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ 2కోటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు కె.రామారావు, ఎల్.వెంకటేశ్వర్రరావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తూర్పువీధిలో గణనాథునికి పూజలు

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తూర్పు వీధిలోని వినాయక టెంపుల్ వద్ద గణనాథుని విగ్రహం ముందు టిడిపి యువ నాయకుడు లక్ష్మీనరసాపురం ఎంపీ టీసీ సభ్యుడు బొల్లా నరసింహారావు పాల్గొని ప్రత్యేక పూజ లు నిర్వహించారు. శాలువాతో సత్కరించి తీర్థప్రసా దాలు అందజేశారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు ఇర్రి కోటిరెడ్డి, పంచా యతీ కార్యదర్శి జీ.అరవింద రెడ్డి, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు మెంటా నరసింహారావు, మండ్లా రమణయ్య, పోకా వినోద్, దయిండి రామాంజనేయులు, గుత్తి కొండల రావు, మండ్ల మల్లికార్జున, చెన్నంశెట్టి రంగారావు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే ఉగ్ర పర్యటన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురంలోని కెజిబివి నందు ఇంటర్మీడియట్ విద్యార్థినుల కోసం 1.25కోట్ల రూపాయలతో నిర్మించిన అదనపు తరగతి గదులు అదేవిధంగా శీలంవారిపల్లె కదిరివెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ప్లస్ కళాశాల ఆవరణలో సుమారు 2.00 కోట్ల రూపాయలతో నిర్మించిన కెజిబివి టైప్4 బాలికల వసతిగృహం ప్రారంభానికి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి శనివారం ఉదయం మండలానికి వస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శీలంవారిపల్లె గ్రామంలో 2018వ సంవత్సరం టిడిపి ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే కదిరిబాబురావు ప్రత్యేకంగా మంజూరు చేయించి నిర్మాణం పూర్తిచేసుకున్న బాలికల వసతిగృహం ప్రారంభం కోసం వేచిచూసిన విద్యార్థినుల కళ వసతిగృహం శనివారం ప్రారంభం చేస్తుండటంపట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కెజిబివి నందు ఇంటర్మీడియట్ విద్యార్థినులకు అవసరమైన తరగతి గదులు లేకపోవడం అదనపు గదుల ప్రారంభం చేస్తుండటంతో విద్యార్థినుల సమస్యలు పరిష్కారం కావడంతో కెజిబివి ఇంటర్మీడియట్ విద్యార్థినులు హర్షం వ్యక్తంపరిచారు.



## నారాయపల్లిలో గణనాథునికి ప్రత్యేక పూజలు

హనుమంతుని పాడు మేజర్‌న్యూస్: వినాయక చవితి పండుగ సందర్భంగా నారాయణ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం దగ్గర మూడవరోజు పూజలు నిర్వహించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి-ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి చీకటి వెంకటసుబ్బయ్య సుమిత్ర తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొని విగ్నేశ్వర స్వామికి పూజలు నిర్వహించడం జరిగినది. నారాయపల్లి గ్రామ తెలుగుదేశం నాయకులు బుర్రి గురవయ్య జిట్టబోయిన వెంకటేశ్వర్లు రంగనాయకులు తదితర తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు తదితర తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొని పూజలు నిర్వహించటం జరిగినది.



## హైవెండ్ హైస్కూల్లో స్పోర్ట్స్ డే సెలెబ్రేషన్స్

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం హైవెండ్ హైస్కూల్‌లో స్పోర్ట్స్ డే వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా హైవెండ్ స్కూల్ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, బాల బాలికలకు బహుమతులను,సర్టిఫికేట్లను, మెడల్స్ ను అందజేశారు. హైవెండ్ హైస్కూల్ అధినేత పెదమల్లు ఉదయ్ చంద్రరావు, మేనేజింగ్ -డైరెక్టర్ బొద్దు సాయి మహేంద్రబాబు లు మేజర్ జ్ఞానచంద్ గురించి వివరించి పిల్లలలో ఆటల పట్ల స్ఫూర్తిని కలిగించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ,ఉపాధ్యాయులు క్రీడాకారులను అభినందించారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం



కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆయా గ్రామాలలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలకు శుక్రవారం నాడు ఘనంగా నిమజ్జనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో మొదటగా వినాయకునికి బాదినేపల్లి గ్రామ సమీపంలో ఉన్న పులి వాగులో నిమజ్జనం నిర్వహించి, అనంతరం మండల కేంద్రమైన కొమరోలు ఏర్పాటుచేసిన విగ్రహాలు మరియు ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన విగ్రహాల వెంబడి పోలీస్ బందోబస్తు నిర్వహించి, కుంటల వద్ద, చెరువుల వద్ద ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భక్తిశ్రద్ధలతో, మేళ తాళాలతో, కనక తప్పెట్ల తో, డీజే సౌండ్లతో, కులమతాలకు అతీతంగా యువకులు, చిన్నారులు, మహిళలు రంగులు చల్లుకుంటూ ఘనంగా వినాయకునికి నిమజ్జనం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో గణేష్ కమిటీ సభ్యులు, మండల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



## ముగిసిన వినాయక చవితి శోభాయాత్ర

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని శుక్రవారం వినాయకుని నిమజ్జనంతో ప్రశాంతగా వినాయక చవితి మూడవరోజు వేడుకలు ముగిశాయి. స్థానిక బిఎం డిగ్రీ కళాశాల అధినేత బట్టు రమణారెడ్డి ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన వినాయకుడి మండపంలో గత మూడు రోజుల నుండి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి ముగింపు వేడుకల రోజున స్వామివారి లడ్డుకు వేలంపాటలు హోరాహోరీగా జరిగాయి. దాసరి కాలనీ హీరో హోండా షోరూం. వారి ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని జై బోలో గణేష్ మహరాజ్‌కి జై అంటూ నామస్మరణలు చేస్తూ పురవీధుల గుండా ఊరేగించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బట్టు .సుధాకర్ రెడ్డి, బట్టు రితిక్ రెడ్డి. కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్, దేవయ్య యువకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకచవితి వేడుకలు



పొదిలి, మేజర్ న్యూస్ : సిద్ది వినాయక కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక దర్శి రోడ్ లోని ఆర్టీసీ ప్రాంగణంలో వినాయక విగ్రహం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టివిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ టీ షర్టు, చవితి వేడుకలు నిర్వహించేందుకు సహకరించారు. అందుకు కృతజ్ఞతగా వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు టివిఎన్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, ఐకాన్ స్టార్ వరికుంట్ల నిరంజన్లను పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వెలుగు వెంకటరావు ,వెలుగు వెంకటరత్నం, శ్రీకాంత్ రామ్మోహన్ ,తేజ, భాస్కర్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా మండే విజయ్ కుమార్



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లూరు గ్రామానికి చెందిన మండే విజయ్ కుమార్ వైయస్సార్సీపి రాష్ట్ర యస్. సి సెల్ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన పత్రికా సమావేశం నిర్వహించారు. మండే విజయ్ కుమార్ మాట్లాడుతూ నా మీద ఉన్న నమ్మకంతో ఈ అవకాశం కల్పించినటువంటి పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మెరుగు నాగార్జున లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

చీమకుర్తి, మేజరన్యూస్: 30వ తేది శనివారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్ పర్సన్ జి. రాజ్యలక్ష్మి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరుగుతుందని, కావున సమావేశానికి మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య కోరారు.

## నేడు పలు గ్రామాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట, ఏండ్లూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలలో మరమ్మతులు కారణంగా పేర్నమిట్ట, ఏండ్లూరు, మైనంపాడు, చల్లపాలెం, తదితర గ్రామాల్లో ఈనెల 30న శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయ బడనున్నట్లు సంతనూతలపాడు మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ టి.సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించ వలసినదిగా ఆయన కోరారు.